

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 17 ఏప్రిల్ 2025 15 పేజీలు




### నూటొక్క రుపాయలకే అంత్యక్రియల పథకానికి ...

# అధికారులు మంగళం...?




**సూర్య రాజన్న సిరిసిల్ల.**

పేద నేత కార్మికుల అధికంగా ఉండే సిరిసిల్ల కార్మిక క్షేత్రంలో అంత్యక్రియల భారం తగ్గించేందుకు గత మునిసిపల్ పాలకవర్గం ప్రారంభించిన నూట ఒక్క రూపాయలకే అంత్యక్రియల పథకానికి మంగళం పాడేందుకు అధికారులు సిద్ధమవుతున్నట్టు సంకేతాలు వస్తున్నాయి. కరీంనగర్ మున్సిపాలిటీ తర్వాత అత్యంత ప్రతిష్టాత్మకంగా పేద కార్మికులకు ఉపయోగకరంగా ఉండేందుకు గత మున్సిపల్ పాలకవర్గంలో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. దీని ద్వారా సిరిసిల్ల పట్టణంలో ఎవరు చనిపోయినా కేవలం నూట ఒక్క రూపాయి చెల్లిస్తే మృతదేహాన్ని వైకుంఠధామం వరకు తరలించడమే కాకుండా అంత్యక్రియల పూర్తి ప్రక్రియను మునిసిపల్ ఆధ్వర్యంలోని నిర్వహించేలా పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకాన్ని నిర్వహించేందుకు సిరిసిల్ల పట్టనానికి చెందిన మహిళా సంఘానికి బాధ్యతలను అప్పగించారు. ప్రతినెల 1,30,000 రూపాయలు మహిళా (మిగతా 2లో)

- గత పాలకవర్గంలో ప్రారంభించిన అద్భుత పథకం
- అంత్యక్రియల నిర్వహణ బాధ్యత మహిళా సంఘానికి అప్పగింత
- నాలుగు నెలలుగా బిల్లులు చెల్లించకపోవడంతో చేతులెత్తేసిన మహిళా సంఘం
- పాలకవర్గం లేకపోవడంతో ప్రశ్నార్థకంగా అంత్యక్రియల పథకం కొనసాగింపు

### ఎములాడ, కొండగట్టు, ఇల్లందకుంట ప్రాంతాల అభివృద్ధికి..

## ప్రత్యేక సాయం అందించండి

- సిరిసిల్ల లేదా సిద్దిపేట జిల్లాలో సైనిక్ స్కూల్‌ను ఏర్పాటు చేయండి
- కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్, గజేంద్రసింగ్ షెకావత్‌లకు బండి సంజయ్ వినతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఎములాడ, కొండగట్టు, ఇల్లందకుంట ప్రాంతాలను ఆధ్యాత్మిక విశ్రాంతి కేంద్రాలుగా అభివ్రుద్ది చేసేందుకు ప్రత్యేక సాయం అందించాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్ర పర్యాటక, సాంస్రృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ను కోరారు. రాష్ట్రాలకు మూలధన పెట్టుబడి కోసం ప్రత్యేక సహాయ (SASCI) పథకం కింద





నిధులను మంజూరు చేయాలని విజప్తి చేశారు. అటాగే సిరిసిల్ల లేదా సిద్దిపేట జిల్లాలో సైనిక్ స్కూల్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈరోజు సాయంత్రం బండి సంజయ్‌కుమార్ న్యూఢిల్లీలో రాజ్ నాథ్ సింగ్, గజేంద్రసింగ్ షెకావత్ లను వేర్వేరుగా కలిసి ఈ మేరకు వినతి పత్రాలు అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో పర్యాట కాన్ని అత్యవసరంగటా అభివృద్ధి చేయాల్సిన అవసరం (మిగతా 2లో)

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను

2లో

## ప్రజాక్షేత్రంలో నిలదీయండి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

- బిఆర్ఎస్ పార్టీ వెంట ఉండి సంజయ్‌ని ఎమ్మెల్యేగా గెలిపించింది
- ఆయనది అసలు ఏ పార్టీ
- జగిత్యాల ఎమ్మెల్యేపై ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు



### ధాన్యం కొనుగోలులో

2లో

## అదనపు తూకం ఉండదు

- రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి / సైదాపూర్**



# నూటొక్క రూపాయలకేఅంత్యక్రియల పథకానికి అధికారులు మంగళం..?

**(మొదటి పేజీ తరువాయి)**

సంఘానికి చెల్లించేలా పాలకవర్గ సమావేశంలో తీర్మానం కూడా చేసి గత సంవత్సరం సెప్టెంబర్ నుండి సిరిసిల్లలో నూట ఒక్క రూపాయలకే అంత్యక్రియల పథకాన్ని ప్రారంభించారు. అసలే తరచూ ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే సిరిసిల్ల పట్టణ నేత కార్మికుల కుటుంబాలకు ఈ పథకం ద్వారా ఎంతో మేలు జరుగుతోంది. గతంలో కుటుంబ సభ్యులు ఎవరైనా మరణిస్తే హీనపక్షం పది నుంచి 15 వేల వరకు అంత్యక్రియల ఖర్చు భారంగా మారేది. కుటుంబంలో ఆప్తుడు చనిపోయిన బాధ కన్నా అంత్యక్రియల ఖర్చు ఎలా అన్న వేదనే పేద నేత కార్మికులకు ఎక్కువగా బాధపెట్టేది.

**- మున్సిపల్ చైర్మన్ జిందం కళ చక్రపాణి చొరవతో అంత్యక్రియల పథకం**

కరీంనగర్ మున్సిపాలిటీలో ప్రవేశపెట్టిన ఒక్క రూపాయికే అంత్యక్రియల పథకాన్ని ఆదర్శంగా తీసుకొని అప్పటి సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి ప్రత్యేక చొరవతో సిరిసిల్ల పట్టణంలో కూడా ఈ కార్యక్రమాన్ని అమలు చేశారు. కార్మిక క్షేత్రమైన సిరిసిల్ల పట్టణంలో ప్రజలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రకటించారు. గత సెప్టెంబర్ లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా సిరిసిల్లలో రెండు వైకుంఠధామాలలో కలిపి సగటున నెలకు 50 నుండి 60 భౌతిక కాయాలకు అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం కోసం సుమారు 9 మంది కార్మికులు మహిళా సంఘం ఆధ్వర్యంలో పనిచేస్తున్నట్లు సమాచారం.

**- పాలకవర్గం లేకపోవడంతో పథకానికి గ్రహణం**

గత జనవరితో మున్సిపల్ పాలకవర్గ సభ్యుల పదవీకాలం పూర్తి అవడంతో అంత్యక్రియల పథకానికి గ్రహణం పట్టుకుంది. డిసెంబర్ నుంచి ఇప్పటివరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మహిళా సంఘానికి అధికారులు బిల్లులు చెల్లించకపోవడంతో సదురు మహిళా సంఘం ఏప్రిల్ 1వ తేదీ నుంచి తాము అంత్యక్రియల పథకాన్ని నిర్వహించబోమంటూ మునిసిపల్ అధికారులకు తేల్చి చెప్పారు. మరోవైపు తమకు గత నాలుగు నెలలుగా రావలసిన బిల్లులు చెల్లించాలంటూ అధికారులకు మొరపెట్టుకుంటున్నారు. ఈ కోవలోనే మంగళవారం ఈ పథకాన్ని నిర్వహిస్తున్న మహిళా సంఘం తో పాటు అక్కడ పనిచేస్తున్న సుంకరులు మున్సిపల్ కు వచ్చి తమకు బిల్లును చెల్లించాలని మునిసిపల్ కమిషనర్ ను అభ్యర్థించారు. అయితే మహిళా సంఘం సభ్యులకు కేవలం డిసెంబర్ జనవరి బిల్లులు మాత్రమే చెల్లించాల్సి ఉందని,వాటిని త్వరలోనే క్లియర్ చేస్తామని సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య వెల్లడించారు. కాగా ఫిబ్రవరి మార్చ్ నెలలో అంత్యక్రియల పథకాన్ని ఎవరు నిర్వహించారు అనే అంశంపై ప్రశ్నించగా ఆయన సమాధానమివ్వలేదు. ప్రస్తుతం ఈ పథకం నిర్వహణ చేపడుతున్న మహిళా సంఘం పై ఫిర్యాదులు రావడంతో నోటీసులు ఇచ్చామని మాత్రమే ఆయన వెల్లడించారు. ఏప్రిల్ 1వ తేదీ నుండి మున్సిపల్ అధికారులే ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు సమాచారం. అయితే పాలకవర్గం లేకపోవడంతో ఈ విషయంలో అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకోలేక పోతున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు టెండర్ పిలవడం ద్వారా మరో సంస్థకు బాధ్యతలు అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్తున్నప్పటికీ, ఈ పథకం కొనసాగించేందుకు అధికారులు ఆసక్తి చూపడం లేదన్నది స్పష్టం అవుతుంది. ఏప్రిల్ 1వ తేదీ నుండి ఈ బాధ్యతల నుంచి మహిళా సంఘం తప్పుకోవడంతో ప్రస్తుతం అధికారులు స్వయంగా అంత్యక్రియల పథకాన్ని పర్యవేక్షిస్తున్నప్పటికీ ఇకముందు ఈ పథకాన్ని కొనసాగిస్తారా లేదా అన్నది మాత్రం ప్రశ్నార్థకంగా మారింది.

### అప్పులు చేసి జీతాలు ఇచ్చాం.. బిల్లును చెల్లించండి

**- మహిళా సంఘం అధ్యక్షురాలు**

సేవాభావంతో 101 రూపాయికి అంత్యక్రియల పథకాన్ని నిర్వహించేందుకు ముందుకు వచ్చాం గత సంవత్సరం సెప్టెంబర్ నుండి ఈ పథకం నిర్వహిస్తున్నప్పటికీ మూడు గఫాల్లో మూడు లక్షల 60 వేల రూపాయలు మాత్రమే బిల్లులు చెల్లించారు. ఇంకా నాలుగు నెలల బిల్లులు మున్సిపల్ నుండి రావాల్సి ఉంది. అప్పులు చేసి పనిచేసే వారికి జీతాలు చెల్లించాం. దయచేసి బిల్లులు ఇప్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

### బిల్లులు చెల్లించేందుకు కలెక్టర్ అనుమతి కోసం ఎదురు చూస్తున్నాం

**- మునిసిపల్ కమిషనర్ సమ్మయ్య**



అంత్యక్రియల పథకం నిర్వహిస్తున్న మహిళా సంఘానికి డిసెంబర్, జనవరి నెలల బిల్లులు చెల్లించేందుకు ఫైల్ సిద్ధం చేసి జిల్లా కలెక్టర్ అనుమతికి పంపించాం. అనుమతి రాగానే రెండు నెలల బిల్లులు చెల్లిస్తాం. మిగిలిన రెండు నెలల బిల్లుల కోసం కూడా ఫైల్ సిద్ధం చేస్తున్నాం.

# ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను ప్రజాక్షేత్రంలో నిలదీయండి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాలలో బుధవారం ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభ సన్నాహక సమావేశంలో ఎమ్మెల్సీ కవిత జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ వెంబడి ఉండి నడిపిస్తే సంజయ్ ఎమ్మెల్యే గా గెలిచిండు అన్నారు. ఎమ్మెల్యే సంజయ్ ఎంపీ అరవింద్ తో ఉంటున్నాడు. సంజయ్ ఏ పార్టీ లో ఉన్నడో అర్థం కావడం లేదు అని ఎద్దేవ చేశారు. పార్టీ నుండి వెళ్లిన వాళ్ళు వద్దు. పాత నీరు పోతే కొత్త నీరు వస్తుంది అన్నారు. ఎమ్మెల్యే సంజయ్ ని ప్రజాక్షేత్రం లో పెన్షన్లు, ఉద్యోగలు ఎక్కడని నిలదీయండి అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ లోకి వెళ్లిన ఎమ్మెల్యే సంజయ్ ఒక రుపాయి కూడా నిధులు తేలేదని, జగిత్యాలలో కెసిఆర్ ఇచ్చిన నిధులతో ఎమ్మెల్యే సంజయ్ శంకుస్థాపనలు చేస్తుండు అన్నారు. ప్రజల మీద మంచి అభిప్రాయం ఉంటే సంజయ్ పార్టీ మారే వాడు కాదని, సంజయ్ అసెంబ్లీ లో ఒక్క మాట కూడా మాట్లాడడు అన్నారు. 2018 లో యువకులు, మైనారిటీ ల ఆశీర్వాదంతో సంజయ్ ఎమ్మెల్యే గా గెలిచారు అని గుర్తు చేశారు. బిఆర్ఎస్ రజతోత్సవ సభ తెలంగాణ ప్రజల పండుగ భారత దేశ చిత్ర పఠంలో తెలంగాణకు గుర్తింపు ఇచ్చింది కెసిఆర్ అన్నారు. జగిత్యాల అంటే కెసిఆర్ కెసిఆర్ అంటే జగిత్యాలనే, ఎన్నిక ఏదైన ఎగిరేది గులాబి జెండానే అన్నారు. వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు వేలాదిగా తరలి రావాలన్నారు. 2001 లో అధికారం లో ఉన్న కాంగ్రెస్ పార్టీతో ఎన్నో అవంతరాలు, అవమానలు ఎదురుకున్నాం. కాంగ్రెస్ పార్టీ 2004,2024 లో తెలంగాణ ప్రజలను మోసం చేసింది అని ఆరోపించారు. ఉచిత బస్సు ప్రయాణికులకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచాలి అని డిమాండ్ చేశారు. రేవంత్ బస్సు ఇచ్చాను బంగారం ఇవ్వను అంటున్నాడు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్, బీజేపీలు చేస్తున్న మోసాన్ని నాయకులు కార్యకర్తలు ఎండగట్టాలి అన్నారు. పసుపు బోర్డుకు చట్ట బద్ధత ఏదీ బీజేపీ,కాంగ్రెస్ ఎంపీ లు ఉన్న బడ్జెట్ లో తెలంగాణ కు గుండు సున్న అన్నారు.



**- కవిత జగిత్యాల ఎమ్మెల్యేగా పోటీ చేయాలి**

**- ఎమ్మెల్సీ ఎల్ రమణ**

జగిత్యాల నియోజకవర్గం లో ఎమ్మెల్సీ కవిత రాబోయే ఎమ్మెల్యే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయాలని కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ అన్నారు. ఎమ్మెల్యేగా లేదా నిజామాబాద్ ఎంపీ గా పోటీ చేస్తే తప్పకుండా గెలిపించి తీరుతామన్నారు. కవిత జగిత్యాలలో పాదయాత్ర చేయాలని, పాదయాత్ర తో నాయకుల్లో, కార్యకర్తల్లో ఉత్సాహం ఉంటుంది అన్నారు. నాయకులు, కార్యకర్తలు అండగా ఉండి మిమ్మల్ని గెలిపించుకుంటాం. జగిత్యాల జిల్లాలో 4 అసెంబ్లీ స్థానాలను గెలిపించి గులాబీ జెండా ఎగురవేసి తీరుతాం అన్నారు. వరంగల్ లో జరిగే మహా సభను నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలి అన్నారు.

# ప్రశాంతంగా జ్యుడిషియల్ జూనియర్ అసిస్టెంట్ పరీక్షలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ హైకోర్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జ్యుడిషియల్ మినిస్టరియల్ అండ్ సబార్డినేట్ సర్వీసెస్ ఆన్లైన్ పరీక్ష సెంటినరీ కాలనీలోని మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ప్రశాంతంగా ముగిసింది. జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు జరిగిన పరీక్షలో ఉదయం 100 మందికి 67 మంది హాజరు కాగా 33 మంది గైర్హాజరైనట్టు ప్రిన్సిపాల్ బులుసు.విష్ణువర్ధన్ తెలిపారు. అలాగే సాయంత్రం జరిగిన పరీక్షలు 56 మంది హాజరు కాగా 44 మంది పరీక్షకు దూరంగా ఉన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్.ఐ చంద్రకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# ఎములాడ, కొండగట్టు, ఇల్లందకుంట ప్రాంతాల అభివృద్ధికి.. ప్రత్యేక సాయం అందించండి

**(మొదటి పేజీ తరువాయి)**

ఉందని పేర్కొన్నారు. రాష్ట్రాలకు మూలధన పెట్టుబడి కోసం ప్రత్యేక సహాయ (%బాూజ×%) పథకం కింద ఆయా ప్రాంతాలకు నిధులను మంజూరు చేయాలని విజప్తి చేశారు. బండి సంజయ్ విజప్తిపట్ల గజేంద్ర సింగ్ షెకావత్ సానుకూలంగా స్పందించారు. ఈ విషయంపై పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాజ్ నాథ్ సింగ్ ను కలిసిన సందర్భంగా సైనిక్ స్కూల్ ఏర్పాటుపై వినతి పత్రం అందిం చారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల పట్టణం లేదా సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ పట్టణంలో సైనిక్ పాఠశాల లేని విషయాన్ని గుర్తు చేశారు. స్థానిక యువత భారత సాయుధ దళాల్లో చేరాలన్న ఆసక్తి గణనీయంగా పెరిగినప్పటికీ, ఈ జిల్లాల్లో సైనిక విద్యకు అవసరమైన అవకాశాలు లేవని చెప్పారు. "సైనిక్ పాఠశాలలు శిష్టాచారంతో, ప్రేరణతో, సేవాభావంతో కూడిన యువతను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ సైనిక్ స్కూల్లో చేరిన విద్యార్థులు భవిష్యత్తులో భారత సాయుధ దళాల్లో చేరి గౌరవంగా దేశానికి సేవ చేస్తారు. సిరిసిల్ల లేదా హుస్నాబా ద్‌లో ఇలాంటి పాఠశాల ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక విద్యార్థులకు నాణ్యమైన విద్య, నాయకత్వ శిక్షణ అందే అవకాశం కలుగుతుంది. దీంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో దేశ జాతీయ ఏకతా, దేశభక్తి భావనను పెంపొందించే అవకాశాలున్నాయి"అని పేర్కొన్నారు. కేంద్రం సైనిక స్కూల్ ను మంజూరు చేస్తే భూమి, మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. బండి సంజయ్ వినతిపట్ల సానుకూలంగా స్పందించిన రాజ్ నాథ్ సింగ్ సిరిసిల్ల లేదా హుస్నాబాద్ పట్టణంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు అవకాశాలపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# ధాన్యం కొనుగోలులో అదనపు తూకం ఉండదు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి / సైదాపూర్**

ధాన్యం కొనుగోలులో ఎక్కడ అదనపు తూకం ఉండదు...రైతులకు ఏ కష్టం రాకుండా చర్యలు తీసుకుంటున్నాం అని రాష్ట్ర బీసీ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం హుస్నాబాద్ నియోజకవర్గంలోని సైదాపూర్ మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు మంత్రి పొన్నం ప్రభాకర్ పంపిణీ చేసినారు. అనంతర విశాల సహకార పరపతి సంఘం లి. సైదాపూర్ మండలం ఆధ్వర్యంలో సైదాపూర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించినారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎక్కడైనా అవసరముంటే అదనంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇస్తున్నాం..గత పంటకు సంబంధించిన సన్న వడ్లకు బోనస్ పెండింగ్ బిల్లులు లేవు ఎవరికైనా పేమెంట్ కాకపోతే జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకురండి అని అన్నారు. ఇప్పుడు కూడా సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నాం..ఎవరు బయట అమ్ముకోవద్దు...అవే వడ్లు సన్న బియ్యం రూపంలో మనకు వస్తున్నాయి అని అన్నారు. మా పైసలతో అంటున్న కేంద్ర ప్రభుత్వం మరి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సన్న బియ్యం ఎందుకు ఇవ్వడం లేదు అని ప్రశ్నించారు. ధరణి స్థానంలో భూ భారతి చట్టం తెచ్చాం.. రెవెన్యూ పరమైన భూపంచాయతీ ఉండద్దు.. భూమి అంటే ఆత్మగౌరవం అలాంటి పంచాయతీ ఇక ఉండదు అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ పై చారిత్రక నిర్ణయం తీసుకున్నాం.. దేశంలోనే మొదటిసారి చట్టం తెచ్చాం.. బీసీ కుల గణన చేశాం.. రిజర్వేషన్ల పెంపు చట్టం తెచ్చాం..ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుంది. ఇందులో రాజకీయ జోక్యం ఉండదు.. ఇళ్లు లేని పేదలకు ఇళ్లు మొదటి దశలో 3500 ఇళ్ళు ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్ ,సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్,విశాల సహకార పరపతి సంఘం మండల అధ్యక్షులు కొత్త తిరుపతి రెడ్డి, ఆర్డీవో రమేష్ , ఇతర అధికారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## 21న తెలంగాణ ఉద్యమకారుల చలో హైదరాబాద్

**- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డివిజన్ అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి**

**సూర్య మంథని**



ఈనెల 21న సికింద్రాబాద్ లోని సీతాఫల్ మండిలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సీమ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగే ప్లీనరీ సమావేశానికి మంథని డివిజన్ తెలంగాణ ఉద్యమకారులందరూ పాల్గొనాలనీ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మంథని డివిజన్ అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పాల్గొన్న ఉద్యమ కారులందరూ అధిక సంఖ్యలో ఈ సమావేశానికి హాజరై తమ మద్దతును తెలుపుతూ ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

### కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్

# భూసేకరణ పెండింగ్ పరిహారం త్వరగా చెల్లించాలి

**సూర్య రాజన్న సిరిసిల్ల**

కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ భూసేకరణ పెండింగ్ పరిహారం త్వరగా చెల్లించాలని సెంట్రల్ సెక్రటేరియట్ క్యాబినెట్ సెక్రటరీ అన్నారు.బుధవారం క్యాబినెట్ సెక్రటరీ కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ భూ సేకరణపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పాల్గొన్నారు.కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ అభివృద్ధి పనులలో పెండింగ్ భూ సేకరణ పరిహారం చెల్లింపుల స్థితి గతుల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా క్యాబినెట్ సెక్రటరీ మాట్లాడుతూ, మనోహరాబాద్ నుంచి కొత్తపల్లి వరకు 151 కిలో మీటర్ల రైల్వే లైన్ అభివృద్ధి పనులు భాగంగా భూ సేకరణ పెండింగ్ పరిహార చెల్లింపు సంబంధిత లబ్ధిదారులకు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్లకు సూచించారు. సిద్దిపేట, మెదక్, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాలను సికింద్రాబాద్ రైల్వే లైన్ కలపడం వల్ల పారిశ్రామికంగా ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, మనోహరాబాద్ నుంచి గజ్వేల్ వరకు 32 కిలోమీటర్లు, గజ్వేల్ నుంచి సిద్దిపేట వరకు 40 కిలోమీటర్లు, సిద్దిపేట నుంచి సిరిసిల్ల వరకు 40.80 కిలోమీటర్లు, సిరిసిల్ల నుంచి కొత్తపల్లి వరకు 39 కిలోమీటర్ల 4 దశలలో పనులు చేపట్ట డం జరిగిందని అన్నారు.ప్రస్తుతం రెండవ దశ పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ పనులు చేపట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం నుంచి భూసేకరణ పూర్తి చేసి రైల్వేకు అప్పగించాలని అన్నారు. పెండింగ్ భూ సేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ సిరిసిల్ల జిల్లాలో 40 కిలో మీటర్ల మేర ఉందని, దీనికి సంబంధించి 386.21 హెక్టార్ల భూ సేకరణ చేయాల్సి ఉండగా 342.46 హెక్టర్ల భూమి సేకరించి రైల్వే శాఖకు బదిలీ చేశామని అన్నారు.పెండింగ్ ఉన్న 43.42 హెక్టార్ల భూ సేకరణలో భాగంగా రిజర్వ్ ఫారెస్ట్ 15.21 హెక్టార్లను రైల్వే శాఖకు అప్పగించమని దాని బదులు అటవీ శాఖకు కొనరావుపేట మండలంలోని కొండాపూర్ గ్రామంలో 38 ఎకరాల ఐదు గుంటల భూమి అందించమని అన్నారు. పెండింగ్ భూసేకరణ చేసేందుకు 68 కోట్ల 80 లక్షలు పీడీ అకౌంట్ లో జమ అయ్యాయని, భూ నిర్వాసితులకు పరిహార చెల్లింపు కోసం రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం కోసం వేసి చూస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిఎం ఇండస్ట్రీస్ హనుమంతు కలెక్టరేట్ సూపరిండెంట్ శ్రీకాంత్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితులకు నమ్మకం, భరోసా కలిగించాలి

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే - ఇల్లంతకుంట రక్షకభట నిలయం ఎస్పీ సందర్శన**

**సూర్య, ఇల్లంతకుంట**

పోలీస్ స్టేషన్‌కి వచ్చే పిర్యాదులపై తక్షణమే స్పందించి బాదితులకు నమ్మకం, భరోసా కలిగించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే సూచించారు.బుధవారం ఇల్లంతకుంట రక్షక భట నిలయం జిల్లా ఎస్పీ సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలు,స్టేషన్ సంబంధించిన రికార్డులను,పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాలతో పాటు గతంలో జరిగిన సంఘటనల వివరాలు, ఎలాంటి సమస్యలు ఉన్నాయా,స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు, పెండింగ్ కేసుల వివరాలతో పాటుగా సిబ్బంది నిర్వహించే విధుల వివరాలు అడిగి తెలుసుకు న్నారు.స్టేషన్ పరిధిలో ఎంత మంది రౌడి షీటర్లు ఉన్నారనే కోణంలో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల ఫిర్యారుదలపై తక్షణమే స్పందించి వారి సమస్యను తెలుసుకొని వారికీ భరోసా నమ్మకం కల్పించాలని, చట్టపరిధిలో సమస్యలు పరిష్కరించాలని సూచించారు. పెట్రోలింగ్ సమయంలో తప్పని సరిగా రౌడీ,హిస్టరీ షీటర్లతో పాటు అనుమానిత వ్యక్తుల తనిఖీ చేస్తూ వారి ప్రస్తుత స్థితిగతులపై అరా తీయాలని,మత్తు పదార్థాలపై, సైబర్ నేరాలపై ముమ్మరంగా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై,అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతూ కట్టడి చేయాలన్నారు. అధికారులకు, సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. స్టేషన్ ఆవరణలో వివిధ రకల పండ్ల మొక్కలతో ఏర్పాటు చేసిన తోటకు వాటర్ డ్రిపింగ్ (బిందు సేద్యం) ప్రారబించి ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని,మొక్కలు మానవ జీవ కోటికి ప్రాణధారమని, ప్రతి ఒక్కరూ తమ వంతు భాద్యతగా నాటిన మొక్కలను ఖచ్చితంగా రక్షించాలని తెలిపారు.ఆయన వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ మొగిలి, ఎస్.ఐ శ్రీకాంత్ గౌడ్, ఏఎస్సై, హెడ్ కానిస్టేబుల్, సిబ్బంది ఉన్నారు.





## బిజెపికి ప్రజలే బుద్ధి చెప్పాలి

**- రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో కాంగ్రెస్ మండల ఇన్చార్జ్ శ్రీనివాస్**

**సూర్య చందుర్తి**




కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న నిరంకుశ పాలన విధానాలకు అనుగుణంగా దేశ ప్రజలు అలాగే రాష్ట్రంలో బిజెపి పార్టీకి రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పాలని బుధవారము చందుర్తి మండల కేంద్రంలో చేపట్టిన జై బాబు జై భీమ్ జై సంవిధన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో చందుర్తి మండల కాంగ్రెస్ ఇన్చార్జి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ, అధ్యక్షులు తాకరేల ఆలోచన విధానాలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రథసారథి మహేష్ గౌడ్, ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాసుల ఆదేశానుసారం చందుర్తి మండల కేంద్రంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వము కుల మత విభేదాలను సృష్టిస్తూ 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చే ధోరణిలో బిజెపి అనుసరిస్తున్న విధానాలను ప్రజలకు తెలియజేస్తూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకొనే కార్యక్రమమని ఈ సందర్భంగా అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వము విభజించు పాలించు అనే విధంగా పాలన కొనసాగిస్తుందని బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపే కార్యక్రమాన్ని ప్రజలు త్వరలోనే తీసుకుంటారని ఈ సందర్భంగా అన్నారు మహాత్మా గాంధీ ఆలోచన విధానాలు శాంతి సమానత్వం అంబేద్కర్ ఆలోచన విధానాలు రాజ్యాంగ పరిరక్షణకు దోహదంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి రేవంత్ రెడ్డి సర్కార్ చేస్తున్న కృషిని గడపగడపకు తెలియజేయడమే ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశమని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టే ప్రభాకర్, పులి సత్యం, బీమరాజు కనకరాజు,దారం రామచంద్రం, ఇందూరు మదు, మర్రి కృష్ణ, చిలుక త్రిబువన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**



పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ మండల పరిషత్ కార్యాలయంలో వేములవాడ పట్టణ అర్బన్, రూరల్ మండలాలకు చెందిన 82 లక్షల విలువగల 82 షాది ముబారక్, కల్యాణ లక్ష్మి,ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బుధవారం లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరు ఊహించని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు పేద ధనిక తేడా లేకుండా అందరికీ సన్న బియ్యం అందజేస్తుందని అన్నారు. పేదలకు సన్న బియ్యం అందిస్తుంటే బిజెపి నాయకులు కేంద్రం ద్వారా ఇస్తున్నాం అని గొప్పలకు పోతున్నారన్నారు. కేంద్రం ద్వారా సన్న బియ్యం అందిస్తే ఇతర రాష్ట్రాల్లో ఎందుకు సన్నబియ్యం ఇవ్వడం లేదని బిజెపి నాయకులను ప్రశ్నించారు. గొప్పలు చెప్పడం మానీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమమే పరమావధిగ ముందుకు పోతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్, అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య, రూరల్ మండల అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు, తహశిల్దార్ ఎంపీడీవో మల్హోత్రతో పాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 17 నుంచి భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులు

**- 29 వరకు జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో కార్యక్రమాలు**

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతిపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సుల షెడ్యూల్ విడుదల చేశారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 17 నుంచి 29వ తేదీ దాకా జిల్లాలోని మండల స్థాయిలో భూ భారతి చట్టం పై ప్రజలు, రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని, ఈ అవగాహన కార్యక్రమాలకు రెవెన్యూ డివిజన్ అధికారులు, అదనపు కలెక్టర్, కలెక్టర్ హాజరై ప్రజలకు చట్టంలోని అంశాలను వివరిస్తారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని రైతులు, భూ యజమాన్యులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు తమ మండలాల పరిధిలో జరిగే అవగాహన కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. భూ భారతి అవగాహన సదస్సుల జిల్లా నోడల్ ఆఫీసర్‌గా సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయ్‌ని నియమించినట్లు తెలిపారు.

## గ్రంథాలయాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని గ్రంథాలయాన్ని బుధవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠకులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మరికొన్ని రోజుల్లో ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టడం జరుగుతుందనీ, మంచిగా ఉద్యోగాలకు సన్నద్ధమై ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని సూచించారు.

## క్యాన్సర్‌తో మండల వైద్యాధికారి మృతి

**సూర్య చందుర్తి**



క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న మండల వైద్యాధికారి వేదాచారి బుధవారం తెల్లవారు జామున మృతి చెందాడు. వేదాచారి వరంగల్ జిల్లా నర్సాపేట మండలం గురజాల గ్రామ వాస్తవ్యులు. వేదాచారి చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే మొదటి పోస్టింగు అని రాజన్న సిరిసిల్ల జిల్లా పలు ఆరోగ్య కేంద్రాలలో సేవలందిస్తూ చందుర్తి మండల వైద్యాధికారిగా మండల ప్రజలలో మమేకమై వైద్య సేవలు అందించారని అలాంటి వైద్యాధికారిని కోల్పోవడం బాధాకరమని మండల నాయకులు అన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

జగిత్యాల

గురువారం 17 ఏప్రిల్ 2025



# ఆదివాసీలపై దాడులను ఆపాలి

### - ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక కన్వీనర్ మల్లన్న

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలను అడవుల నుండి వెళ్లగొట్టే ప్రయత్నాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిపికొట్టాలని ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ ముడిమడు గుల మల్లన్న పిలుపునిచ్చారు.అలాగే దండకా రణ్యంలో ఆదివాశిలపై దాడులను వెంటనే అపాలని మల్లన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రస్తుత జగిత్యాల కేంద్రంలో ఆదివాసీలపై దాడులకు వ్యతిరేకంగా ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో ఈనెల 20 న కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభ కరపత్రాన్ని నాయకులు బుధ వారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ అడవులలోని కొట్లాది అటవీ, ఖనిజా సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్ట దానికి 1990 నుండి 2025 వరకు ఆపరేషన్ జన జాగరన్ అభియాన్, సల్వాజూడం, గ్రీన్ హంట్,ఆపరేషన్ సమాధాన్,ఆపరేషన్ అనకొండ, చివరకు ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులను అడవులనుండి వెళ్లగొట్టే ప్రయత్నాలు కేంద్ర ప్రభుత్వం చేస్తున్నదని, అందులో బాగాంగానే ఆరు నెలల పసి గుడ్డు మంగ్లీ సోడి మొదలు రేణుక, మిడ్కో వరకు దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగిస్తున్నదని ఆరోపించారు. భూమి, భుక్తి, విముక్తి, ఆత్మగౌరవం కోసం జరిగిన ఇంద్రవెల్లి పోరాటంలో ఆదివాసులపై జరిగిన హత్యకాండను నిరసిస్తూ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహిస్తుందన్నారు. ఈ సభకు వక్తలుగా వీక్షణం ఎడిటర్ ఎన్. వేణుగోపాల్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, సి ఎల్ సి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, సిపిఐ ఎమ్మెల్యే, సిపిఐ శాసనసభ పక్ష నాయకులు కూనంనేని సంబశివరావు, సి ఎల్ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్. నారాయణ రావు, సిపిఐ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు కట్ట విశ్వనాథ్, సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామిలు పాల్గొంటున్నారని మల్లన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక కో కన్వీనర్ లు గుమ్మడి కొమురయ్య, రామిళ్ల బాపు, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరుకల రాజన్న, టీజేఏసి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు పొన్నం రాజ మల్లయ్య, ఐద్వా జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్గొండ పద్మ, ఏఐటీయుసి జగిత్యాల టౌన్ ఇంచార్జి సిపిఐ నాయకులు వెన్న మహేష్, భారత్ బచావో జగిత్యాల జిల్లా నాయ కులు పిట్టల నారాయణ,మేడి రాజగౌడ్,ఎండి ఖయ్యూమ్, తదితరులు పాల్గొన్నారు.

# యువత సామజిక, సేవకార్యక్రమలలో ముందుడాలి

### - ఆర్మూర్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూషన్ అధికారి గుడ్ల రామకృష్ణ

**సూర్య ఇబ్రహీంపట్నం**



యువత సామజిక, సేవకార్యక్రమలలో ముందు డాలని ఆర్మూర్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూషన్ అధికారి గుడ్ల రామకృష్ణ అన్నారు. ఈ సంద ర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండ లం వేములకుర్తి గ్రామానికి చెందిన బర్మ నాగేష్ అనే యువకుడు కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా అతని స్నేహితులు ఫ్రెండ్స్ యూత్ సభ్యులు హెల్మెట్ ధరించి ఉంటే తమ స్నేహితుడు మరణించే వాడు కాదు అని ఈ పరిస్థితి ఇంకా ఎవరికి రాకూడదు అని యువకులలో చైతన్యం తీసుకురావడనికి బర్మ నాగేష్ స్మారక మండల స్థాయి క్రికెట్ టోర్న మెంట్ నిర్వహించారు.గత వారం నుండి ఇబ్ర హీంపట్నం మండలానికి చెందిన 16 గ్రామాల జట్లు పాల్గొన్నాయి.ప్రతీ మ్యాచ్ కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా హెల్మెట్ ని బహుకరించారు.ఫైనల్ మ్యాచ్లో గోధూర్ గ్రామం వేములకుర్తి గ్రామం తలపడగా చివరకు గోధూర్ గ్రామం విజేత గా నిలిచింది. టోర్నమెంట్ విజేత గోధూర్ జట్టుకు నిర్మల్ జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గుడ్ల రామకృష్ణ ట్రోఫీని నగదు బహుమతిని అందిం చారు.యువతకు పలు సుచనలు అందచేశారు. టోర్నమెంట్లో గెలిచిన నగదు బహుమతిని గోధూర్ గ్రామ కెప్టెన్ గురుడు శ్రీకాంత్ జట్టు సభ్యులు అందరూ కలిసి వేములకుర్తి గ్రామం లోని ప్రాథమిక పాఠశాలలో (ఎస్ సి కాలని) పిల్లల తాగునీటి అవసరాలకు వాటర్ ప్యూరిఫైర్ ని బర్మ నాగేష్ స్మారకర్థం ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ అంకతి రాజన్న, నాయకులు పెంట లింబాద్రి,గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడిపెల్లి గంగారెడ్డి, బుదుత సుదర్శన్, నాంపల్లి వెంక టాద్రి, తరి రామానుజం, కారం ఇంద్రయ్య, బుర్రి ముత్యం, గ్రామ యువకులు, ఫ్రెండ్స్ యుత్ సభ్యులు ఫ్రెండ్స్ యూత్ సభ్యులు అరె నరేందర్, కల్లెడ నరేందర్, అరె సురేందర్, అన్నారావు రాకేష్, అరె అరుణ్, అరె సురేందర్, గొడిసెల వెంకటేష్, బస మహేందర్, పట్నం నవీన్, జాన్సన్, నితిన్, పెంట మహేష్, అరె రోహిత్ వివిధ గ్రామాల జట్ల సభ్యులు పాల్గొన్నారు.

# ఒలంపియాడ్ పరీక్షలలో లిటిల్ జీనియస్ విద్యార్థుల ప్రతిభ

**సూర్య కోరుట్ల రూరల్**



ఈ అభ్యాస్ అకాడమీ వారు దేశవ్యాప్తంగా నిర్వ హించిన ఆర్.ఎమ్.ఎమ్.రామానుజన్ మ్యాథ్స్ మహోత్సవ్, ఆర్.ఎస్.ఎమ్.రామానుజన్ సైన్స్ మహోత్సవ్,బి.మ్యాట్ బోస్ మెడికల్ అప్టిట్యూ డ్, కే.సి.సి.కల్పనా చావ్ల క్రియేటివ్ మైండ్స్ ఒలంపియాడ్ పరీక్షలలో లిటిల్ జీనియస్ హైస్కూల్కు చెందిన 8 మంది విద్యార్థులు ఉత్త మ ప్రతిభ కనబరిచి బహుమతులు అందుకు న్నారు. ఆర్.ఎమ్.ఎమ్.లో 6వ తరగతికి చెందిన మహవీన్ జాహన్ మొదటి ర్యాంక్, 9వ తరగతి కి చెందిన జి.శరవణ్ రెండో ర్యాంక్ సాధిం చారు. ఆర్.ఎస్.ఎమ్లో 7వ తరగతికి చెందిన అబ్దుల్లా తాహ మొదటి ర్యాంకు, 9వ తరగతికి చెందిన జే.సాయిహర్ష రెండో ర్యాంక్ సాధిం చారు. బి.మ్యాట్లో 8వ తరగతికి చెందిన సి.హెచ్.దాక్షర మొదటి ర్యాంక్ సాధించారు. కే.సి.సి.ఎమ్. ప్రాజెక్ట్లో 6వ తరగతికి చెందిన ఎస్. సిరిచందన మొదటి ర్యాంక్, 9వ తరగతికి చెందిన ఎమ్. ప్రణవి మూడవ ర్యాంక్ సాధిం చారు.ఉత్తమ స్థాయిలో ప్రతిభ కనబరిచి మొదటి మూడు ర్యాంకులలోపు స్థానం పొందిన ఈ విద్యార్థులకు బహుమతులను ఏప్రిల్ 14 వ తేదీ సోమవారం రోజున హైదరాబాద్ లోని భారతీయ విద్యా భవన్ ఆడిటోరియంలో నిర్వహించిన సత్కార కార్యక్రమంలో డి.ఆర్.డి.వో మాజీ సైంటిస్ట్ సతీష్ రెడ్డి,రాష్ట్ర మాజీ విద్యాశాఖ కార్యదర్శి జనార్ధన రెడ్డి,బహుమతులు అంద జేశారు. అలాగే రాష్ట్రంలోనే బెస్ట్ ఒలంపి యాడ్ స్కూల్గా ఎంపికైన లిటిల్ జీనియస్ హైస్కూల్ డైరెక్టర్ కొత్త రాజును కూడా సన్మానించారు. పాఠశాలలో జరిగిన అభినం దన కార్యక్రమంలో ఆ విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ బండి మహదేవ్ ఘనంగా సత్కరించారు. బండి మహ దేవ్ మాట్లాడుతూ మీరూ భవిష్యత్తులో గొప్ప మేధావులు, సైంటి స్టులు కావాలని వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రిన్సిపాల్ కలకుంట్ల రాధాకృష్ణ, ప్రైమరీ ప్రిన్సిపాల్ వినోద, ప్రీ ప్రైమరీ ప్రిన్సిపాల్ సంధ్యారాణి, పాఠశాల అడ్వైజర్ కటుకం శంకర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గణనాథునికి ప్రత్యేక పూజలు

**సూర్య ధర్మపురి**



ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి అనుబంధ దేవా లయమైన శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం లో గల గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని బుధవారం గణపతికి గణపతి ఉపని షత్లతో అభిషేకం, హారతి, మంత్రపుష్పం తదితర కార్యక్రమములు అత్యం త వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమములో దేవస్థాన కార్యనిర్వహణా ధికారి సంకటాల శ్రీనివాస్, సూపరింటెండెంట్ కిరణ్, వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ, స్థానిక వేదపండితులు మధు రామ శర్మ, అర్చకులు విశ్వనాథ శర్మ, బొజ్జ సంతోష్ కుమార్, ద్యావళ్ల సాయికుమార్, భక్తులు పాల్గొన్నారు.

## మనం తీసుకునే ఆహార పద్ధతుల్లో మార్పు రావాలి

### - ఐ.సి.డి.ఎస్ సూపర్ వైజర్ హైమాది బేగం

**సూర్య - కథలాపూర్**



పోషకాహార లోపం నివారించ డం కోసం మనం తీసుకునే ఆహార పద్ధతులలో మార్పు రావాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్ హైమాది బేగం అన్నా రు. మండలంలోని సిరికొండ అంగన్ వాడి కేంద్రంలో బుధవారం పోషణ పక్షంలో భాగంగా పోషణ జాతర కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. లబ్ధిదారులకు పోషణ ట్రాకర్ మాడ్యూల్ ను పరిచయం చేస్తూ మనం తీసుకునే ఆహార పద్ధతులలో మార్పు రావాలని అన్నారు. ఆనంతరం ఆహార ప్రదర్శనలు, ప్రీ స్కూల్ మోడల్, పిల్లల పెరుగుదల పర్యవేక్షణ, ఎస్ఎం,ఎంఎం, పిల్లల నిర్వ హణ పరీక్షలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్ వాడి ఉపాధ్యాయురాలు ప్రతిభ, సోమలత, సునంద, సువర్ణ, ఎఎన్ఎం మంజుల, ఎంఎల్హెచ్పి మమత, ఆశా వర్కర్ అన్నపూర్ణ, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అడ్లూరి

**సూర్య ధర్మపురి**



మండలంలోని రాయపట్నంలో నూతనంగా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకు లతో కలిసి బుధవారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ వడ్ల కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. వడ్లు కటింగ్ లేకుండా చూసుకోవాలని, గన్ని బ్యాగ్స్ కొరత లేకుండా చర్యలు తీసుకో వలసిన బాధ్యత అధికారులు పైనే ఉందన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. వీరి వెంట మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు చిలుముల లావణ్య లక్ష్మణ్, నాయకులు రఫీయోద్దీన్, తిరుపతి, రైతులు పాల్గొన్నారు

## గావ్ చలో, బస్తీ చలో బిజెపి పిలుపు

**సూర్య ఎండపల్లి**



బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపులో భాగం గా గావ్ చలో,బస్తీ చలో కార్యక్ర మం మండలంలోని ఉండేద గ్రామం లో బిజెపి ఎండపల్లి మండల అధ్య క్షులు రావు హన్మంతరావు అధ్యర్యం లో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు ముఖ్య అతిధిగ పాల్గొని బిజెపి కార్యకర్త గంధం నారాయణ ఇంట్లో సామూహిక భోజనం చేయడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి అందరూ సమా నమే, కులం అనే స్థానం ఉండదూ అని అందరిని కలుపుకొని పనిచేసే కార్యకర్తలను పార్టీ గుర్తించి పదవులు ఇస్తుందని తెలిపారు జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు జక్కుల సాగర్,మండల ఉపాధ్య క్షులు కట్కూరి వెంకటేష్, ఓబిసి మోర్చ ఉపాధ్యక్షులు మెట్టపల్లి సాగర్,మండల కార్యదర్శులు ఎనగంటి రమేష్, రాగుల తిరుపతి, భూత్ అధ్యక్షులు కొయ్యాడ రజనీకాంత్, కొమ్ము శ్రీకాంత్, కట్కూరి రాజు, కార్యకర్తలు వ్యాళ్ల సాగర్ రెడ్డి, అంజయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



# నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి సత్వరమే రైస్ మిల్లులకు తరలించాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - మార్కెట్ యార్డు కొనుగోలు కేంద్రం తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య-సుల్తానాబాద్**

కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డు ను సందర్శించి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం రెగ్యులర్‌గా చెక్ చేయాలని, తాలు లేకుండా ప్యాడీ క్లీనర్ ద్వారా శుభ్రం చేయాలని, నాణ్యత ప్రమాణాలు రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లు



లకు తరలించాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం తరలింపు సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ సమస్యలు రాకుండా ముందస్తుగా ప్లానింగ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు అలాట్ చేసిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని కలెక్టర్ సూచించారు.ధాన్యం తరలింపు అంశంలో రవాణా సమస్య రాకుండా అవసరమైన లారీలు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలు పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాల్ 2320 రూపాయల, సాధారణ రకం ధాన్యానికి క్వింటాల్ 2300 రూపాయలు ఉంటుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తీసుకువచ్చిన సీరియల్ నెంబర్ ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేపట్టాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, పిఎసిఎస్ చైర్మన్ శ్రీ గిరి శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్, తహాహీల్దార్, డిప్యూటీ తాహసిల్దార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు సమాజానికి సేవ చేసే వారిలో ఒక భాగం

## - వారి ఆరోగ్యం చాలా ముఖ్యమైన అంశం - పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**సూర్య-గోదావరిఖని**

పోలీసులు సమాజానికి సేవ చేసే వారిలో ఒక భాగమని, వారు ఆరోగ్యంగా బాగుంటేనే సమర్ధవంతంగా ప్రజలకు పోలీసు సేవలు అందించడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ఈ మేరకు బుధవారం ఇక్కడి కమీషనరేట్ కార్యాలయ ఆవరణలో కమిషనరేట్ పరిధిలోని అధికారులు, సిబ్బంది, హెూంగార్డ్ లకు, వారి కుటుంబ సభ్యులు, విశ్రాంతి పోలీస్ ఉద్యోగుల కోసం ప్రత్యేక ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని సీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ల సూచన మేరకు పలువురు సిబ్బందికి షూగర్, ఈసిజీ, 2డి-ఎకో, సిఎఫ్‌టి, కంటి, దంతాలకు సంబందించిన పరీక్షలు నిర్వహించారు. అత్యవసర పరిస్థితులలో ప్రథమ చికిత్స అయిన సిపిఆర్ విధానాన్ని ఎలా చేయాలి అనేది స్పెషలిస్ట్ డాక్టర్లు సిబ్బందికి తెలియజేశారు. పోలీస్ కమిషనర్ కిషోర్ ఝా స్వయంగా సిపిఆర్ చేసే విధానాన్ని సిబ్బందికి చేసి చూపించారు. ఈ వైద్య శిబిరంలో సీపీ



సైతం కంటి పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం సీపీ కిషోర్ ఝా మాట్లాడుతూ పోలీసు సిబ్బంది ఆరోగ్యం, వ్యక్తిగత సమస్యలను గుర్తించడం, వాటిని పరిష్కరించడం చాలా అవసరం అనే విషయాన్ని గుర్తించి వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇక్కడ వైద్య పరీక్షలు చేయించుకున్న పోలీసు సిబ్బంది కేవలం పరీక్షలతో సరిపెట్టుకోకుండా డాక్టర్లు చెప్పిన సూచనలు, సలహాలను పాటించాలని చెప్పారు. సమయానికి వైద్యులు సూచించిన మందులు తీసుకుంటూ సిబ్బంది ఆరోగ్యంగా ఉండాలని, సిబ్బందికి విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్ళు ఉన్నా ఆరోగ్యం కోసం నిరంతరం వ్యాయామం, యోగ చేయడంతో పాటు ఆహరపు అలవాట్లలో మార్పు అవసరమని చెప్పారు. పోలీసు సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే శాంతి భద్రతల పరిరక్షణతో పాటు, ప్రజలకు మరింత మెరుగైన పోలీసు సేవలు అందించడం జరుగుతుందని, సిబ్బంది రక్షణ, ఆరోగ్యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అధికారుల పై ఉందని అన్నారు. ఈ వైద్య శిబిరానికి సహకరించిన కరీంనగర్ కు చెందిన రెనీ హాస్పిటల్, హైదరాబాద్ కేర్ హాస్పిటల్, శ్రీకాంత్ డెంటల్, వరంగల్ కు చెందిన మాక్స్ విజన్ వరంగల్ హాస్పిటల్ యాజమాన్యం, వైద్యులు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ అభినందనలు తెలిపారు. ఇంకా ఈ మెగా వైద్య శిబిరంలో కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, ఏసీపీ మల్లారెడ్డి, ఏఆర్ ఏసీపీ ప్రతాప్ తో పాటు పలువురు పోలీసు అధికారులు, కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక “తను విస్మరించిన ప్రభుత్వం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ప్రతిపక్షంలో ఉండగా గెలిపిస్తే 48 గంటల్లో రద్దు చేస్తామని హామీ ఇచ్చిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరకాలం కాలయాపన చేసి గత ప్రభు త్వం అనుసరించిన ప్రత్యేక కేటగిరీలకే మళ్లీ అవకాశం కల్పిస్తూ రాష్ట్ర సంఘం నాయకులు కూరపాటి సత్య ప్రకాష్ రావు అన్నారు.ఏప్రిల్ 25 న హైదరాబాదులో జీవో 317 బాధితులు ధర్నాకు సిద్ధమవుతున్నారని, ధర్నా పోస్టర్ ను విడుదల చేశారు.డిసెంబర్ 6, 2021 సంవత్సరంలో గత ప్రభుత్వం విడుదల చేసిన జీవో 317 వల్ల ఎంతో మంది ఉద్యోగ, ఉపా ధ్యాయులు స్థానికతకు దూరమై దాదాపు 54మంది ప్రాణాలు గాల్లో కలిసిపోయాయని. అప్పటి ప్రభుత్వం 'స్థానికత'ను పక్కన పెట్టి, క్యాడర్ సీని యార్టీ ద్వారా జిల్లాలకు కేటాయించారన్నారు. ఆ సమయంలో స్థానికత కోల్పోయిన ఉద్యోగ,ఉపాధ్యాయులు నిర్వహించిన రిలే నిరాహార దీక్షలకు హాజరైన అప్పటి ప్రతిపక్ష నాయకులు మమ్మల్ని గెలిపిస్తే, మా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటలలో అట్టి జీవోని రద్దు చేస్తామని హామీ ఇవ్వడమే కాకుండా ఏకంగా వారి మేనిఫెస్టోలో పెట్టినప్పటికీ సంవత్సరకాలం పూర్తయిన రద్దు చేయకపోవడం శోచనీయం. కంటి తుడుపు చర్యగా క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసి, పది నెలల పాటు కాలయాపన చేసి గత ప్రభుత్వం అనుమతించిన ప్రత్యేక కేటగిరీ (భార్యా భర్తలు, వైద్య కారణాలు ,మ్యూచువల్స్) వారికే మళ్ళీ అవకాశం కల్పిస్తూ జీవోలు జారీ చేయడం వలన 317 వల్ల స్థానికత కోల్పోయారన్నారు. ఏప్రిల్ 25న ఛలో హైదరాబాదు ధర్నాకు సిద్ధమవుతున్నామని, ఇప్పటికైనా ప్రభుత్వం జీవో 317 వళ్ళ స్థానికత కోల్పోయిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు.

# అకాల వర్షం అన్నదాతకు అపార నష్టం

**సూర్య ఓదెల**

ఓదెల మండలం లోని గుంపుల, శానగోండ, గూడెం, ఇందుర్తి తదితర గ్రామాల్లో మంగళవారం సాయంత్రం కురిసిన గాలి వానతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కోతకు వచ్చిన వరి, మొక్క జొన్న తదితర పంటలు నెలకొరిగాయి. మార్కెట్లో ఆరబోసిన ధాన్యం పూర్తిగా తడిసి ముద్ద అయిపోయింది. ఇందుర్తి గ్రామానికి చెందిన తోడేటి శ్రీనివాస్ ఇల్లు వర్షానికి కూలిపోయింది. ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. బుధవారం రోజు స్థానిక వ్యవసాయ అధికారులు భాస్కర్ ఆయా గ్రామాల్లో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసినట్లు ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని ఆయన తెలిపారు.

# కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



యాసంగి పంట ధాన్యం కొనుగోలు పర్యవేక్షణకు జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. యాసంగి పంట ధాన్యం కొనుగోలు పక్కాగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని, నాణ్యమైన పంటను మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తున్నామని, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ 500 రూపాయల బోనస్ సైతం అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.జిల్లాలో ఐకెపి, ఫ్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు గోన సంచులు, లారీల ట్రాన్స్పోర్ట్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా 7995050780 ఫోన్ నెంబర్‌కు కాల్ చేయాలని కలెక్టర్ తెలిపారు.ధాన్యం కొనుగోలు కోసం ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ కొనుగోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తుందని రైతులకు ధాన్యం కొనుగోలు అంశంలో ఎటువంటి ఫిర్యాదులు సమస్యలు ఉన్న వెంటనే కంట్రోల్ రూమ్ నెంబర్ 08728-224045 కు ఫోన్ చేయాలని పేర్కొన్నారు.

# నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి

**- లారీ ఢీకొని వ్యక్తిమృతి**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



అతివేగం అజాగ్రత్తగా లారీని నడుపుతూ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం పెద్ద పెల్లి పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని నివాసం ఉంటున్న నాగుల మల్యాల రాజేశం (59) కార్పెంటర్ పనులు చేస్తుంటాడు. బుధవారం మధ్యాహ్నం పని నిమిత్తం కూనారం x రోడ్డు నుండి బస్టాండ్ వైపు టీవీఎస్ XL పై వెళుతుండగా కరీంనగర్ నుండి గోదావరిఖని వైపు వెళుతున్న లారీ డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ రాజేశం ను వెనక నుండి ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికి మృతి చెందినట్లు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు నిర్ధారించారు. మృతునికి భార్య విజయతోపాటు ఇద్దరు కుమారులు కూతురు ఉన్నారు. భార్య విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దపెల్లి ఎస్సై లక్ష్మణరావు తెలిపారు.

# మంథని తహశీల్దారుగా కుమారస్వామి

**సూర్య మంథని**



మంథని తహశీల్దారుగా కుమారస్వామిని నియమిస్తూ మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారు. కుమారస్వామి రామగుండం తహసీల్దారుగా విధులు నిర్వహించి బదిలీ పై మంథని తహశీల్దారుగా నియమితులయ్యారు. గతంలో మంథని తహశీల్దార్‌గా విధులు నిర్వహించిన రాజయ్యను పెద్దపల్లికి బదిలీ చేయగా, పెద్దపల్లి తహశీల్దార్ రాజ్ కుమార్‌ను మంథినికి బదిలీ చేశారు. కానీ రాజ్ కుమార్ విధుల్లో చేరకపోవడంతో మంథని డిప్యూటీ తహసీల్దార్ సిరిపురం గిరికి ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు.

# నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకుంటాం

**- మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



మంగళవారం రాత్రి బలంగా వీచిన ఈదురు గాలులకు నేలరాలిన మామిడి తోటల రైతులను, వరి పంటల రైతులను ఆదుకుంటామని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. బుధవారం ఆయన మండలంలోని పెద్దరాతుపల్లి, కాల్వ శ్రీరాంపూర్, చిన్నారాతుపల్లి గ్రామాల్లో మామిడి తోటల్లో నేలరాలి మామిడికాయలను, వరి పంటలను వ్యవసాయ అధికారులు, ఆర్టికల్చర్ అధికారులతో కలిసి పరిశీలించారు.నష్టపోయిన రైతాంగాన్ని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు దృష్టికి తీసుకువెళ్లి నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందేలా చూస్తామన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సదయ్య, రైతులు తదితరులున్నారు.

# సింగరేణి విశ్వవ్యాప్త విస్తరణకు నైనీ గని తొలిమెట్టు

**-ఇతర రాష్ట్రాలకు సింగరేణి విస్తరణ...**

**-ఒడిశా లో సింగరేణి గని ఏర్పాటు.. యావత్తు తెలంగాణకే గర్వకారణం**

**-13 దశాబ్దాల సింగరేణి చరిత్రలో నైనీ గని ఒక సువర్ణాధ్యాయం**

**-ఒడిశా లో నైనీ గనిని వర్చువల్ గా ప్రారంభించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**సూర్య సెంటినరీ కాలనీ**




సింగరేణి సంస్థ తన 136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలో బొగ్గు గని ప్రారంభించుకోవడం ఒక సువర్ణ అధ్యాయమని, ఒడిశా రాష్ట్రంలో నైనీ గని ప్రారంభంతో సింగరేణి తన విశ్వవ్యాప్త విస్తరణకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కమల్లు పేర్కొన్నారు. బుధవారం మహాత్మా జ్యోతి రావ్ పూలే ప్రజా భవన్ నుంచి ఆయన ఒడిశా రాష్ట్రంలో సింగరేణి చేపట్టిన నైనీ బొగ్గు బ్లాక్ ను వర్చువల్ గా ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒడిశాలో గని ప్రారంభించడం సింగరేణి సంస్థ కే కాకుండా యావత్తు తెలంగాణ రాష్ట్రానికి ఒక ఆనందకరమైన సందర్భం అన్నారు. ఈ బొగ్గు బ్లాక్ను సింగరేణి కి కేటాయించి తొమ్మిది ఏళ్ళు అయినప్పటికీ వివిధ రకాల అనుమతులు అందడంలో జాప్యం వల్ల ప్రారంభానికి నోచుకోలేదన్నారు. ఏడాది క్రితం ప్రజా ప్రభుత్వం కొలువు దీరిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, తాను కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డిని పలుమార్లు కలిసి పూర్తి అనుమతులకు సానుకూలత సాధించామన్నారు. ప్రభుత్వం చూపిన ప్రత్యేక చొరవ వల్లే ఏడాదిలోనే దీనిని ప్రారంభించుకోవడం ప్రజా ప్రభుత్వానికి సింగరేణి అభివృద్ధిపై ఉన్న నిబద్ధతను తెలియజేస్తుందని పేర్కొన్నారు. నేడు ఒడిశాలో ప్రారంభించిన నైనీ బొగ్గు బ్లాకు సింగరేణి విస్తరణలో ఒక తొలి అడుగు గా ఆయన అభివర్ణించారు. ఇక్కడి నుండి ఇతర రాష్ట్రాలకు ఇతర దేశాలకు కూడా సింగరేణి విస్తరిస్తుందన్నారు. త్వరలో సింగరేణి గ్లోబల్ కంపెనీగా రూపుదిద్దుకోనుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నైనీ గని ప్రారంభానికి సహకరించిన కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డికి, ఒడిశా ప్రాంతానికి చెందిన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీకి, స్థానిక ఎమ్మెల్యే శ్రీ అగస్థీ బెహరా, ఇతర ప్రజాప్రతి నిధులకు తన ధన్యవాదాలు తెలిపారు.

**- అంగూల్ అభివృద్ధి కి పూర్తి కృషి...**

గత ఏడాది జులైలో తన ఒడిశా పర్యటన సందర్భంగా అంగూల్ ప్రాంత అభివృద్ధికి తాను



ఇచ్చిన ప్రతీ హామీని త్వరలోనే సింగరేణి సంస్థ అమలు జరుపుతుందని, ఆ ప్రాంత సర్వతో ముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ అని, కేవలం వాణిజ్యం కోసం పనిచేసే కంపెనీ కాదని, సామాజిక స్పృహతో ఇక్కడ కార్యక్రమాలు చేపడతామని భరోసా ఇచ్చారు.అంగూల్ ప్రాంత ప్రజల ఉపాధి అవకాశాలు మరింతగా మెరుగుపరచడం కోసం 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని కూడా నైనీ కి సమీపంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, దీనికి సంబంధించిన స్థల సేకరణకు ఒడిశా ప్రభుత్వం సహకరించాల్సిందిగా కోరారు. ఇతర రాష్ట్రంలో తొలిసారిగా బొగ్గు తవ్వకం ప్రారంభించిన సింగరేణి, ఈ గనిని ఆదర్శప్రాయంగా నిర్వహించాలని కోరారు. తెలంగాణ ప్రజలందరి తరఫున, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తరఫున ఒడిశా రాష్ట్ర యావత్ ప్రజానీకానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ సందీప్ కుమార్ సుల్తానియా ఒడిశాలో సింగరేణి బొగ్గు గని ప్రారంభించడం ఒక చరిత్రాత్మక సందర్భమని, ఇది సింగరేణి అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. నైనీ బొగ్గు గని వద్ద జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే అగస్తి బెహరా ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ తమ ప్రాంతంలో సింగరేణి బొగ్గు గని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ గనికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. అంగూల్ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తమ రాష్ట్రంలో బొగ్గు గని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కి, సింగరేణి సీఎండీకి తన శుభాకాంక్షలు తెలియజేశారు. నైనీ నుంచి ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించిన సింగరేణి సంస్థ సీఎండీ నునవాత్. బలరామ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చూపిన ప్రత్యేక చొరవ, సహకారం వలన నైనీ బొగ్గు బ్లాక్ ను ఈ రోజు ప్రారంభించుకో గలిగామన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ మార్గ నిర్దేశంలో థర్మల్ పవర్ ప్లాంట్ను కూడా ప్రారంభిస్తామని, మరిన్ని అభివృద్ధి, విస్తరణ కార్యక్రమాలను విజయవంతంగా చేపడతామన్నారు. కార్యక్రమంలో ప్రజా భవన్ నుంచి ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, ఓఎస్డీ సురేందర్ రెడ్డి, సింగరేణి ఈడీ(కోల్ మూమెంట్) ఎస్డి.ఎం. సుభానీ పాల్గొనగా... నైనీ నుంచిసంస్థ డైరెక్టర్లు ఎల్.వి. ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, నైనీ జీఎం తుమ్మలపల్లి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

---

**ఇండియన్ ఆర్మీ...నేవీ... ఫలితాలలో**

# ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ విద్యార్థుల ప్రతిభ

**- 120 మంది విద్యార్థులకు ఉద్యోగాలు - చైర్మన్ కొత్త సతీష్ రెడ్డి**

**సూర్య కరీంనగర్**




మార్చి 27వ తేదీన వెలువడిన ఇండియన్ ఆర్మీ ఫలితాలలోG.D. Clerk, Technical విభాగంలో 113 మంది విద్యార్థులు, అదేవిధంగా ఇండియన్ నేవీ ఫలితాలలో S.S.Rవిభాగంలో 16మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి మొత్తం 120 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం జరిగిందని ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ కొత్త సతీష్ రెడ్డి తెలిపారు.ఆయన మాట్లాడుతూ యువతలో డిఫెన్స్ ఉద్యోగాలపైన ఒక అవగాహన ఏర్పరచి వారిలో జాతీయ భావాలను పెంపొందిస్తూ వారికి అత్యుత్తమైన శిక్షణ ఇవ్వడం ద్వారా విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ ద్వారా Army Navy Airforce. CRPF, CISF, BSFలలో ఉద్యోగాలు సాధించడం జరుగుతుంది అని అన్నారు.మారుతున్న అభ్యర్థుల ఎంపిక విధానానికి అనుగుణంగా విద్యార్థులను శారీరకంగా మానసికంగా పరీక్షలలో వచ్చే ప్రశ్నల స్థాయిలపై అవగాహన పెంపొందిస్తూ ప్రతి రోజు పరీక్షలు నిర్వహించి అదేవిధంగా ప్రతివారం గ్రాండ్ టెస్టులు నిర్వహిస్తూ తొందరగా ఉద్యో గాలు సంపాదించే విధంగా తోడ్పడుతున్న అధ్యాపకులకు, PET లకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.డిఫెన్స్ నుండి వెలువడుతున్న ప్రతి నోటిఫికేషన్ లో ఢిల్లీ డిఫెన్స్ విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఉద్యోగాలు సాధించి తెలంగాణ లోనే No. 1 డిఫెన్స్ అకాడమీగా ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ నిలిచింది అని అన్నారు.ఈ విద్యా సంవత్సరం నుండి అమ్మాయిలకి కూడా సపరేట్ క్యాంపస్ లో డిఫెన్స్ ఉద్యోగాలకు కోచింగ్ ప్రారంభించడం జరిగింది కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలనీ కోరారు.ఇంటర్ తో పాటు డిఫెన్స్ ఉద్యోగాలకు, డిగ్రీతో పాటు డిఫెన్స్ ఉద్యోగాలకు అడ్మిషన్లు జరుగుతున్నాయి. కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకొని మీ యొక్క లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలని కోరుకుంటున్నాను. మీ లక్ష్య సాధనాల్లో ఢిల్లీ డెఫినిక్స్ అకాడమీ నీతో పాటుగా ఉంటూ మిమ్మల్ని విజయాలకు చేర్చడంలో కృషి చేయడం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు అధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొని ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించడం జరిగింది.

---

## లక్కీడ్రా పద్దతిలో నగరపాలక సంస్థ షాపుల కేటాయింపు

**- కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



లక్కి డ్రా పద్దతిలో శాతవాహన యూనివర్సిటీ వద్ద ఉన్న నగరపాలక సంస్థ షాపులను కేటాయించడం జరిగిందని కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ ఆవరణలో గల కళాభారతిలో బుధవారం రోజు నగరపాలక సంస్థ కు చెందిన శాతవాహన యూనివర్సిటీ సమీపంలో గల షటర్లకు లక్కి డ్రా జరిగింది. మొత్తం 26 షటర్లకు 261 మంది వ్యాపారులు దరఖాస్తులు చేస్కోగా... నగరపాలక సంస్థ నిబంధనల ప్రకారం కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ ఆద్వర్యంలో రిజర్వేషన్ వారిగా లక్కి డ్రా తీసి... షాపులను కేటాయించారు. ఎస్సీ కెటగిరి కి 4,ఎస్టీ కెటగిరి కి 2, వికలాంగుల కెటగిరి 1, నాయిబ్రాహ్మన కేటగిరీ 1 కేటాయించగా మగిలిన వాటిని జనరల్ కెటగిరీలో డ్రా పద్దతి లో కేటాయించారు. వారం రోజుల్లో షాపులు దక్కించుకున్న వారు...నగరపాలక సంస్థ తో అగ్రిమెంట్ చేస్కోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ... నగరపాలక సంస్థ కు చెందిన శాతవాహన యూనివర్సిటీ సమీపంలోని 26 షాపులకు లక్కి డ్రా నిర్వహించామని... రిజర్వేషన్ ప్రకారం మున్సిపల్ నిబంధన మేరకు మొత్తం షాపులను లబ్ధిదారులకు కేటాయించామని తెలిపారు. పారదర్శకంగా లక్కి డ్రా పద్దతిని కొనసాగించి... షాపులను కేటాయించామని తెలిపారు.నగరపాలక సంస్థ షాపులు పొందిన వారు నడపించకుండ వేరే ఇతరులకు అద్దెకు కేటాయిస్తే అలాంటిది మా దృష్టికి వస్తే సంబంధించిన షాపు యజమాని అగ్రిమెంట్ రద్దు చేసి వేరే ఇతరులకు కేటాయిస్తామని హెచ్చరించారు. మున్సిపల్ నిబంధనల ప్రకారం షాపులను ఇతరులకు అద్దేకు ఇవ్వరాదని తెలిపారు. ఈ లక్కి డ్రా లో డిప్యూటీ కమీషనర్ స్వరూప రాణీ, ఆర్వో భూమానందం, రెవెన్యూ సిబ్బంది భూమయ్య తదతరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద యక్షగాన కళాకారుడు కర్రె నర్సయ్య గత తొమ్మిది రోజుల క్రితం మరణించాడు. విషయాన్ని గమనించిన అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారు సోషల్ మీడియా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా దాతల సహాయం కోరగా స్పందించిన దాతలు 20 వేల రూపాయల వరకు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా ఆర్థిక సహకారం అందించారు. 20 వేల రూపాయలు, అమ్మ ఫౌండేషన్ వారు 50 కిలోల బియ్యం బుధవారం మృతుడి కుమారులు కర్రె శ్రీనివాస్, కర్రె శ్రీకాంత్ లకు అందజేసి ప్రగాఢమైన సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ మేము ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ద్వారా ఎప్పుడు సహాయం కోరిన స్పందించి ఆర్థిక సహకారం అందిస్తున్న ప్రతి ఒక్కరికి, మేము చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రపంచానికి తెలియజేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి ఉపాధ్యక్షులు గోనెల పెద్దన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు కొలిపాక రామస్వామి, సలహాదారుడు లోకిని శ్రీనివాస్, సభ్యులు, కెమెరామెన్ గంథం సుమన్, దూలం సురేష్ గౌడ్, కర్రె సతీష్ యాదవ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ రమేష్‌కు సన్మానం

**సూర్య హుజురాబాద్**



హుజురాబాద్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన రమేష్ ను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు సంధ్యేల వెంకన్న, ఐలయ్య, మొగిలయ్య, డాక్టర్ తడిక మల్ల శేఖర్, మాడిశెట్టి వీరన్న, తాళ్లపల్లి అమరేందర్, రాం రాజేశ్వర్, రౌంటాల సుమన్, ఇమ్మడి దయాకర్, తొగరు స్వామి, తిప్పారపు భువన చంద్ర, ఏనురి అశోక్, దాట్ల ప్రభాకర్, వేల్పుల భాస్కర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలంలోని రంగాపూర్, హుజురాబాద్, సిర్సపల్లి, వెంకట్రావుపల్లి గ్రామాలలో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను హుజు రాబాద్ సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ముద్రబోయిన శంకర్, గూడూరి ప్రభాకర్ రెడ్డి, బొడ్డు అనసూర్య, దండ భాస్కర్ రెడ్డి, యాళ్ళ సుజాత, గోస్కుల శ్రీనివాస్, ప్రతాప ఆంజనేయులు, నరెడ్ల మధుసూధన్ రెడ్డి, సంగాల రవీందర్, లింగరావు, సాయిలు, లక్ష్మారెడ్డి, సీఈవో గోస్కుల వివేకానంద, మహేందర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# పంటలు ఎండిపోయిన రైతులకు
# ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లించాలి

## - ఎమ్మెల్యే గంగుల కమలాకర్. - ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గంగుల

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రభుత్వంపై ప్రజలు నమ్మకం కోల్పోయారని, ఈ ప్రభుత్వం రైతులను అన్ని రకాలుగా నష్టం చేసిందనీ... ఈ సీజన్లో సాగునీరందక పంటలు ఎండిపోయిన రైతులకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లించాలనీ...కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు.కరీంనగర్ నియోజకవర్గంలోని కొత్తపెల్లి మండలంలోని మల్కాపూర్, బద్దిపల్లి గ్రామాలలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాలను బుధవారం రోజున కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ.. కరీంనగర్ నియోజకవర్గ ప్రాంతంలో ఇప్పుడిప్పుడే వరి కోతలు మొదలు పెట్టారని, కొన్ని ప్రాంతాల్లో ఇంకా వరి కోతలు మొదలు కాలేదని, కరీంనగర్ జిల్లాలో కొన్ని ప్రాంతాలలో ఆలస్యంగా నాట్లు వేస్తారని, తద్వారా కోతకు రావడానికి ఇంకా కొంత సమయం పడుతుందని, అయితే ఏప్రిల్ మొదటి రెండు వారాల్లో వరిపైరుకు చివరి తడి నీరు అందించాల్సిన అవసరం ఉండేదని కానీ.. ప్రభుత్వం నీరందించక పంట పొలాలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఈ సీజన్లో ఎండిన వరి పంటకు 500 రూపాయల బోనస్ ను చెల్లించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చివరి తడి వరకు నీరిచ్చామని, సమృద్ధిగా నీళ్లు ఉన్నందున వరి కోతలకు కూడా ఇబ్బంది అయ్యే పరిస్థితి ఉండేదని తద్వారా ఆ రైతులు నీరు బంద్ చేయండి అని ఎన్నోసార్లు మాతో చెప్పుకునే పరిస్థితి గతంలో నెలకొందని వారు గుర్తు చేశారు. ఈ సమయంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రాజెక్టులనే నిండుకుండలా ఉండేవని, ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా నేడు వెలవెలబోతున్నాయన్నారు. రాను రాను పంట దిగుబడి తగ్గిపోతుందని, ఈప్రభుత్వం రైతులను అన్ని రకాలుగా నష్టం చేస్తుందన్నారు.అదేవిధంగా తగినన్ని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, ఆయా రైతుల ఖాతాల్లో రెండు మూడు రోజుల్లోనే డబ్బులు జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా కరీంనగర్ నగర ప్రజలకు త్రాగునీటికి ఇలాంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, లేనిచో ప్రభుత్వంపై తిరుగుబాటు చేసి పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్, బి ఆర్ఎస్ పార్టీ కొత్తపెల్లి మండల శాఖ అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్, కొత్తపెల్లి మండలం మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత -మహేష్, మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, మాజీ వైస్ చైర్మన్ ఉప్పు రాజశేఖర్,మాజీ జడ్పీ కో అప్షన్ సభ్యులు సాబీర్ పాషా, మాజీ ఎంపీటీసిలు పండుగ గంగమ్మ -నర్సన్న, లసుమయ్య, ఉప్పు శ్రీనివాస్,మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, మాజీ సూడా డైరెక్టర్ నేతి రవివర్మ, బిఆర్ ఎస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, నాయకులు ఉప్పు తిరుపతి, మనోజ్, రవి , బిఆర్ఎస్ యూత్ గ్రామ శాఖ అధ్యక్షులు కొక్కు భరత్, బిఆర్ఎస్ నాయకులు కూన రంజిత్, గొల్లపల్లి వెంకటేశం, పల్లె రవీందర్ గౌడ్, గొల్లపెల్లి వెంకటేష్ సిఏ, ఎనగంటి కృష్ణ కుమార్, నరహరి లక్ష్మారెడ్డి బాపురెడ్డి, శ్రీరాం ధర్మయ్య, జక్కులచ్చయ్య, పల్లె జితేందర్ గౌడ్, తో పాటు రైతులు గ్రామస్థులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో అద్విత విద్యార్థి ఘనవిజయం

**సూర్య కరీంనగర్**



అద్విత ఇంటర్నేషనల్ స్కూల్కు చెందిన 2వ తరగతి విద్యార్థి ఎన్. హిమానిష్, గోవాలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో కేడెట్ కాటా విభాగంలో గోల్డ్ మెడల్, బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు పొందుతూ పాఠశాలకు గొప్ప గౌరవాన్ని తీసుకువచ్చాడు.మ్యానేజింగ్ డైరెక్టర్ అనుదీప్ సౌగాని హిమాన్ష్ ప్రదర్శనపై గర్వంతో స్పందించారు. పాఠశాలకి పేరు తెచ్చినందుకు అతడిని అభినందించారు. అంతేకాకుండా, హిమానిష్ విజయానికి మార్గదర్శకులుగా నిలిచిన శిక్షకులు శ్రీ ప్రసన్న, అతని తల్లిదండ్రుల సహకారాన్ని కూడా ఆయన ప్రత్యేకంగాప్రశంసించారు. ప్రిన్సిపాల్ శ మధురి స్వేత హిమానిష్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ ఘనత అద్విత పాఠశాల విద్యార్థుల సమగ్ర అభివృద్ధిపై చూపించే నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో పురుమల్ల

**సూర్య కొత్తపల్లి**




కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం, కొత్తపల్లి మండలంలోని బావుపేట్ (ఆసిఫ్ నగర్) గ్రామంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జై బాపు... జై భీమ్.... జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత రాజ్యంగ పరిరక్షణే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీం జై సంవిధాన్. కార్యక్రమాన్ని తీసకు వచ్చిందని, పార్టీ ఆదేశాల ప్రకారం మండల కేంద్రాలలో గల ప్రతీ గ్రామంలో భారత రాజ్యంగ పరిరక్షణ ర్యాలీ చేపడుతున్నామని తెలిపారు. పేదలు బడుగు బలహీన వర్గాలు అనుభవించే రిజర్వేషన్లు తొలగించేందుకు కేంద్రం కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఇట్టి కార్యక్రమంలో... కొత్తపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్, బావుపేట్ గ్రామశాఖ అధ్యక్షులు ఓరుగంటి చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

**సూర్య, చొప్పదండి**



అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా చొప్పదండి మండల కేంద్రంలో బుధవారం అగ్ని ప్రమాదాల నివారణపై అగ్నిమాపక దళ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. అగ్నిమాపక సిబ్బంది స్మారకార్థం దేశవ్యాప్తంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తుండగా ఎల్ఎఫ్ కిషన్ ఆధ్వర్యంలో సిబ్బంది చొప్పదండి పట్టణంలోని పెట్రోల్ బంకులు, గ్యాస్ గోడౌన్ లలో అగ్ని ప్రమాదాలు జరగకుండా, ఒకవేళ ఏదైనా అనుకోని ప్రమాదాలు సంభవిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సందీప్ మనోహర్ సాగర్ లు పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**- ఐసిడిఎస్ సూపర్వైజర్ ఇష్రత్**

**సూర్య తిమ్మాపూర్/ కరీంనగర్ ప్రతినిధి**



పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్వై జర్ ఇష్రత్ అన్నారు. బుధవారం రోజున తిమ్మాపూర్ మండలం మహాత్మ నగర్ లోని ఎల్ఎండి అంగన్వాడీ కేంద్రంలో పోషన్ పక్వాడా ప్రోగ్రాంలో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిత్యజీవితంలో మిల్లెట్స్ యొక్క ప్రాముఖ్యత గురించివివ రించారు. ప్రీ స్కూల్ బాబు పుట్టినరోజు సందర్భంగా వాళ్ళ తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రానికి కార్పెట్ ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఇష్రత్, అంగన్వాడి టీచర్ కవిత, తల్లులు, పిల్లలు పాల్గొనడం జరిగినది.

## ఓపెన్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన డిఈవో

**సూర్య, హుజూరాబాద్**



ఈనెల 20 నుండి 26 వరకు జరగబోయే ఓపెన్ ఇంటర్, పదవ తరగతి పరీక్షా కేంద్రాలను బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్ జనార్ధన్ రావు సందర్శించి తనిఖీ చేశారు. పట్టణంలోని ఉన్నత పాఠశాల బాలికల పాఠశాలలను ఆయన సందర్శించారు. పరీక్ష కేంద్రాల్లో సూపరిండెంట్లు ఏర్పాటు చేసిన సౌకర్యాలను చూసి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

## యువశక్తి యూత్ ఆధ్వర్యంలో ఉపన్యాస,వ్యాసరచన పోటీలు

**సూర్య కరీంనగర్ టౌన్**



యువశక్తి యూత్ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ జయంతోత్సవాలను పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాస రచన,ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా సామాజిక కార్యకర్త, అడ్వకేట్ నక్క ప్రమోద్ హాజరై ముందుగా అంబేద్కర్ కి పూల మాల వేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ సమాజంలో అసమానతలపై పోరాడిన మహినీయుడన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఓటు అనే ఆయుధాన్ని ప్రజలకు అందించి,ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీలకు రిజర్వేషన్లు కల్పించిన రాజనీతిజ్ఞుడని తెలిపారు. అంబేద్కర్ ఒక కులానికో మతానికో చెందినవాడు కాదని, ప్రతి భారతీయుని గుండెల్లో నిలిచిన గొప్ప మానవతావాది అన్నారు. వ్యాస రచనలు , ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కలశాల చైర్మెన్ గోవిందారం కృష్ణ ,ప్రిన్సిపాల్ శేఖర్ ల చేతులమీదుగాబహుమతులను అందించారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు తొర్తిశ్రీనివాస్,అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సాధనా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో గ్రాడ్యుయేషన్ డే

**సూర్య కరీంనగర్ టౌన్**




కరీంనగర్‌లోని సాధనా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో UKG, 5వ తరగతి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే ఉత్సవాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు. విద్యార్థుల ప్రాథమిక విద్యా ప్రయాణాన్ని విజయవంతంగా ముగించిన సందర్భంగా ఈ వేడుక నిర్వహించబడింది.చిన్నారులు గ్రాడ్యుయేషన్ డ్రెస్సెస్ ధరించి ఉత్సాహంగా, ఆకర్షణీయంగా మెరిసిపోయారు. 5వ తరగతి విద్యార్థులు తమ భవిష్యత్ ప్రయాణానికి నడక వేస్తూ ధైర్యం, ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించారు.ఈ వేడుకలో విద్యార్థుల ప్రసంగాలు, ధ్రువపత్రాల ప్రదానం వంటి అనేక కార్యక్రమాలు ఉత్సాహభరితంగా సాగాయి. ఈ కార్యక్రమానికి స్కూల్ చైర్మన్ డా. శ్రీనివాస్ రావు, హై స్కూల్ ప్రిన్సిపల్ వి కుమారస్వామి ,ప్రైమరీ ప్రిన్సిపాల్ ధనలక్ష్మి హాజరై విద్యార్థులను అభినందించారు.

## శ్రీ యువక్రాంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**సూర్య కరీంనగర్ టౌన్**




సామాజిక కార్యకర్త, బీజ వైఎం రాష్ట్ర నాయకులు యువ క్రాంతి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ యువ క్రాంతి ఫౌండేషన్ సభ్యుల ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణం సప్తగిరి కాలనీలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కంటి వైద్యులు రమణ చారి హాజరై ముందుగా శ్రీ యువ క్రాంతి ఫౌండేషన్ లోగోను ఆవిష్కరించారు. తదనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు . శ్రీ యువ క్రాంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొట్టమొదటగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. అన్ని దానాల్లోకెల్లా రక్తదానమే గొప్పదని, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి , నిండు ప్రాణాన్ని కాపాడడానికి రక్తదానం ఎంతో దోహదపడుతుంద న్నారు. శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన 44 మంది యువకులను డాక్టర్ రమణాచారి ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తుమ్మల రమేష్ రెడ్డి ,ప్రమోద్ రావు ,భూపతి రావు, శివాలయం అరుణ్, శ్యామ్,హరీష్,శివ తదితరులుపాల్గొన్నారు.

## భగవతి, ఆర్వీన్ ట్రీ పాఠశాలలో అబాకస్ ప్రతిభా పరీక్ష

**సూర్య కరీంనగర్**




భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలలో ప్రైమరీ స్థాయిలోని విద్యార్థులకు నిర్వహించబడిన అబాకస్ ప్రతిభా పరీక్షలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులందరికీ పాఠశాల చైర్మన్ రమణరావు బంగారు పతకాలను బహూకరించి వారిని అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులలో ప్రాథమిక స్థాయిలోనే గణిత నైపుణ్యాలను పెంపొందించే ప్రయత్నంలో భాగమే అబాకస్ శిక్షణ అని, ఇది వారిలో పరిజ్ఞానాన్ని పెంపొందించే దిశగా తోడ్పడుతుందని తెలియజేశారు. ఇదేవిధంగా విద్యార్థులు ఎంతో కృషి చేయాలని తెలియజేస్తూ అబాకస్ ప్రతిభ పరీక్షలు పాల్గొన్న ప్రతి విద్యార్థిని అభినందించారు.

# పోషకాహారం గర్భిణీ స్త్రీలకు అత్యంత అవసరం

## - ఘనంగా పోషణ జాతర - మిషన్ భగీరథ గ్రిడ్ పరిశీలన
## - చెత్త సేకరణ పై కమిషనర్ కు ప్రశంస - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య, హుజురాబాద్:(6,7,8,9)**
పోషకాహారం, సమతుల్య ఆహారం గర్భిణీ స్త్రీలకు అత్యంత అవసరమని, దీనివల్ల వారి ఆరోగ్యంతో పాటు పుట్టే పిల్లల ఆరోగ్యం బాగుంటుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని బాలికల పాఠశాలలో పోషణ పక్షోత్సవాల్లో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలోని బాలికల పాఠశాలలో, సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో పోషణ జాతర కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆమె పోషణ జాతరలో భాగంగా ఇక్కడ ఏర్పాటు చేసిన పిల్లల పెరుగుదల పర్యవేక్షణ, చేతుల పరిశుభ్రత, మిషన్ భగీరథ నీటి ప్రాధాన్యత ప్రయోగం వంటివి పరిశీలించారు. అంగన్ వాడి కేంద్రంలో పూర్వ, ప్రాథమిక విద్యను పూర్తిచేసిన చిన్నారులకు ప్రీస్కూల్ సర్టిఫికెట్లు అందజేశారు. అంగన్ వాడి చిన్నారులు, పాఠశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన కూరగాయల సంతను పరిశీలించి వారి నుండి కూరగాయలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు సరైన ఆహారం అందించాలని, వారికి ఆహారం యొక్క ప్రాధాన్యత, ఆవశ్యకత గురించి తెలియజేసే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. శుక్రవారం సభ ద్వారా మహిళలకు వారి ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించడం జరుగుతుందని అన్నారు. వారు సక్రమమైన ఆహారం తీసుకుంటేనే ఆరోగ్యవంతమైన భావి భారత పౌరులను అందిస్తారని అన్నారు. ఈ సందర్భంగా 25 మంది గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలను నిర్వహించారు. పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సబిత, మెప్మా పిడి వేణు మాధవ్, డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు, తహశీల్దార్ కనకయ్య, ఎంపిడివో తూర్పాటి సునీత, సిడిపిఓ సుగుణ, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, డాక్టర్ మధుకర్, డాక్టర్ జరీనా, సూపర్వైజర్లు పద్మ , రాజశ్రీ, అంగన్ వాడి టీచర్లు పాల్గొన్నారు.





**-మిషన్ భగీరథ గ్రిడ్ పరిశీలన**
హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపులో గల మిషన్ భగీరథ గ్రిడ్ కార్యాలయంలో బుధవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా తాగు నీటికి ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని అన్నారు. ఎంజెపి బాలికల పాఠశాలను సందర్శించి సౌకర్యాలను పరిశీలించారు. పిల్లలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని, మెనూ తప్పనిసరిగా పాటించాలని అన్నారు.

**- చెత్త సేకరణ పై కమిషనర్ కు ప్రశంస**
హుజురాబాద్ లో తడి చెత్త, పొడి చెత్త సేకరణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే%శీ%సారపు సమ్మయ్య ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రశంసించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో మొక్కలు నాటారు.

# వేసవి తాపానికి పండ్ల రసాలు

## - పండ్ల రసాలతో ఆరోగ్యం పదిలం - కలర్ కలర్ కూల్ డ్రింక్స్ వద్దు.. పండ్ల రసాలు ముద్దు

**సూర్య,ముస్తాబాద్**
వేసవికాలంలో కూల్ డ్రింక్స్ లాంటి శీతల పానీయాలు ఎక్కువగా త్రాగడం వలన ఆరోగ్యానికి ఇబ్బందులు కలుగుతాయి అని వైద్యులు చెబుతున్నారు.చిన్న, పెద్ద,ముసల,ముసక సంబంధం లేకుండా అందరూ ఎక్కువగా వేసవికాలంలో కూల్ డ్రింక్స్ బాగా తాగుతూ ఉంటారు.అవి తాగడం వలన వారి శరీరం ఊల్లాసం, హాయిగా ఉంటుందని ఫీలింగ్



వస్తుంది అని భావిస్తారు.అసలే వేసవి కాలం ఎండలు మండిపోతున్నాయి. ఐదు నిమిషాలు బయటకు వెళ్లి వస్తే చాలు... చల్లగా ఏదైనా తాగాలనిపిస్తోంది. వెంటనే మన కళ్ళ ముందు కదిలేవి... రంగురంగుల్లో... నురగలు కక్కే కూల్డ్రింక్స్. అయితే వీటిని తాగడం వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తుంటాయి అని చెప్తున్నారు. వేసవి కాలంలో ఎండ తాపానికి తప్పనిసరైతే మజ్జిగ,పండ్ల రసాలు, నిమ్మకాయ,కొబ్బరి నీళ్లు వంటివి తీసుకోవాలని వీలైనంత వరకు కూల్ డ్రిక్ జోలికి వెళ్లవద్దని అంటున్నారు. కూల్ డ్రింక్స్ త్రాగడం వల్ల గుండె జబ్బులు ,కాలేయంలో కొవ్వు, ఉబ్బసం, స్థూలకాయం, కీళ్ల నొప్పులు, ఎముకల గుల్లబారట,మూత్రపిండాల సమస్యలు, మతిమరుపు లాంటివి సంభవిస్తాయని చెబుతున్నారు. ఎండల నుంచి ఎంతో



ఉపశమనం కలిగించేవే పండ్లు, ఫలాలు. వాటి రసాలను నిత్యం తీసుకోవడం వల్ల ఎండలోనూ కష్టపడే వారికి కొంత ఉపశమనం కలుగుతుంది. ప్రస్తుత రోజులలో ఒత్తిడి ప్రతి ఒక్కరిని అలసిపోయేలా చేస్తోంది. ఎన్ని ఆహారాలు తీసుకొన్నప్పటికీ ఒత్తిడి కారణంగా అవన్నీ మనలను నీరసించేలానే చేస్తూంటాయి. అందుకు ప్రత్యామ్నాయంగా పండ్ల రసాలను తీసుకోవడం చాలా మంచిది అని చెబుతున్నారు.

# గులాబి సైనికులారా తరలిరండి.

## - రజతోత్సవ సభ విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ కవిత వాల్ రైటింగ్

**సూర్య జగిత్యాల: 01**
గులాబీ సైనికులు తరలివచ్చి వరంగల్ లో జరుగు బిఆర్ఎస్ రజతోత్సవ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ కవిత కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం ఆమె జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొనేందుకు రాగా జగిత్యాల జెడ్పి మాజీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ ఎమ్మెల్సీ కవితకు పుష్పగుచ్చం ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రజతోత్సవ సభకు క్యాడర్ ను ఆహ్వానిస్తూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల




కవిత వాల్ పెయింటింగ్ రాశారు.ఈనెల 27న వరంగల్ లో నిర్వహించే బీఆర్ఎస్ 25వ ఆవిర్భావ సభకు నాయకులు, కార్యకర్తలు ఇంటికొక్కరు తరలి రావాలని పిలుపునిచ్చారు.

ఈ సన్నాహక సమావేశంలో కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, పార్టీ సీనియర్ నాయకులు జి.రాజేశం గౌడ్, వోరగంటి రమణారావు, ఒద్దినేని హరిచరణ్ రావు, ఒల్లెం మల్లేశం, పార్టీ పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, దేవేందర్ నాయక్, శీలం ప్రియాంక ప్రవీణ్, సమిండ్ల శ్రీనివాస్, అవారి శివ కేసరి బాబు, మహిపాల్ రెడ్డి, గంగారెడ్డి, చింత గంగాధర్, కోటగిరి మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో విద్యకు కొత్త దిశ

## - మే 28నుంచి బన్సల్ క్లాసెస్ ప్రారంభం
## - టెక్స్ట్‌బుక్ లేకుండా బోధన
## - ప్రొఫెసర్ డాక్టర్ శివకుమార్

**సూర్య కరీంనగర్**




విద్యలో విప్లవాత్మక మార్పులు సాంప్రదాయ పద్ధతులకు స్వస్తి పలుకుతూ, టెక్స్టుబుక్‌లపై ఆధారపడని ప్రయోగాత్మక అధ్యయన విధానంను బన్సల్ క్లాసెస్ లో ప్రవేశపెడతున్నామని ప్రొఫెసర్ డాక్టర్ శివకుమార్ బన్సల్ క్లాసెస్ జూనియర్ కాలేజెస్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ శివకుమార్ తెలిపారు. బుధవారం నగరంలోని కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆలోచనా శక్తిని పెంచే విధంగా రూపొందించబడిందని, రోజుకు 45 ప్రశ్నల ద్వారా సబ్జెక్ట్ వారీగా మౌలిక అవగాహన పెంపొందేలా ప్రత్యేక ప్రణాళిక అమలులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారుతీవ్ర పోటీ వాతావరణంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడిని తగ్గించాలనే లక్ష్యంతో, సరళమైన తీరులో బోధనకు ప్రాధాన్యత ఇచ్చామని. ప్రతిఒక్కరు సమర్థులుగా ఎదగేందుకు తగిన శిక్షణ ఇవ్వబడుతుందని చెప్పారు. ఐఐటి జే ఈఈ నీట్ సాట్ కు ప్రత్యేక ప్రోగ్రాములు విభిన్న అవసరాల కోసం ప్రత్యేకంగా రూపొందించిన న్యూక్లియస్ బ్యాచ్ , జేఈఈ మెయిన్స్ అడ్వాన్స స్టెర్లింగ్ బ్యాచ్ (నీట్) కార్యక్రమాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రతి సబ్జెక్ట్‌కు మూడు గంటల సమగ్రమైన బోధనతో పాటు, లైన్ బై లైన్ ఎన్సీఈఆర్టీ ప్రాక్టీస్, ప్రత్యేక డీపీపీ మోడల్‌లు ఈ కోర్సుల ప్రత్యేకత అన్నారు.మోడరన్ ఏసీ హాస్టల్స్, ప్రతి గదిలో 3%-%5 మంది విద్యార్థులే, అటాచ్డ్ బాత్రూమ్స్, వేడి నీటి సౌకర్యం వంటి ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.బాలురు, బాలికల కోసం వేరు వేరు హాస్టల్స్ ఉండటంతో భద్రతపై పూర్తి నిఘా ఉంటుందన్నారు. ప్రతిరోజూ సాయంత్రం రికార్డెడ్ క్లాసులు అప్లోడ్ చేయడం ద్వారా విద్యార్థులు తమ స్వంత వేగంలో పునరాలోచన చేసుకునే అవకాశాన్ని పొందుతారు. దీనివల్ల తక్కువ సమయంలో ఎక్కువ నేర్చుకునే అవకాశం ఉందన్నారు.కరీంనగర్ విద్యార్థులకు ఇది అరుదైన అవకాశమని గుర్తించి, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం కళాశాలకు సంబంధించిన రోచర్న్ ఆవిష్కరించారు. మే 28 నుంచి తరగతులు ప్రారంభిస్తున్నట్లు చెప్పారు.ఈ సమావేశంలో అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

# రామగుండం ప్రజలకు డీఎంఎఫ్‌టీ నిధులు కేటాయించండి

## - ఉపముఖ్యమంత్రిని కోరిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**
రామగుండం నియోజకవర్గ ప్రజల కనీస సౌకర్యాలు కల్పించేందుకు డి.ఎం.ఎఫ్.టీ (జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్) నిధులు కేటాయించాలని బుధవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ను స్థానిక శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కోరారు. కోల్‌బెల్ట్ ప్రాంత అభివృద్ధికి డీఎంఎఫ్‌టీ నిధుల విడుదల చేయాలని కోరుతూ పలువురు ఎమ్మెల్యేలు ఉపముఖ్యమంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ కోల్‌బెల్ట్ ప్రాంతాల్లో మైనింగ్ కారణంగా ప్రజల ఆరోగ్యం, జీవన ప్రమాణాలపై తీవ్ర ప్రభావం పడుతోందని, ప్రభావిత ప్రాంతాల ప్రజలకు మౌలిక సదుపాయాలు, మంచినీరు, రహదారులు, ఆరోగ్యశిబిరాలు, విద్యా సౌకర్యాలు కల్పించేందుకు డీఎంఎఫ్‌టీ నిధులను వెంటనే విడుదల చేయాలని ఉపముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే నిధులు మంజూరైనా విడుదల విషయంలో ఆలస్యం జరుగుతుందని, వెంటనే నిధులను విడుదల చేసి అభివృద్ధి పనులకు సహకరించాలని రాజ్ ఠాకూర్ కోరారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క స్పందిస్తూ మైనింగ్ ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని, సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి, త్వరితగతిన నిధులు విడుదల అయ్యేలా చూస్తానని ఆయన కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలకు హామీ ఇచ్చారు.



# విద్యా రంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

## - ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనగరపు రజనీకాంత్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయ్యిందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనగరపు రజనీకాంత్ విమర్శించారు. బుధవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జగిత్యాల జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం బచ్చుల వినోద్ అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగారపు రజనీకాంత్ మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని, విద్యార్థులు అనేక సమస్యలతో సతమౌతమవుతుంటే కనీసం రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. సంవత్సర కాలంలో విద్యా రంగంలో ఉన్న సమస్యలు సమీక్ష చేద్దామంటే కనీసం మంత్రి లేని పరిస్థితి రాష్ట్రంలో ఉంది అన్నారు. ప్రాథమిక విద్య నుండి హయ్యర్ ఎడ్యుకేషన్ వరకు అనేక సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్న పరిస్థితి కనిపిస్తుంది




అన్నారు. అధికారంలోకి వచ్చినంక విద్యారంగాన్ని పూర్తిగా అభివృద్ధి బాటలో కొనసాగిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైనది కాదని మండిపడ్డారు. ఎన్నికల హామీల్లో మొదటి బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామన్నారు కానీ 7.57% నిధులు కేటాయించడం వల్ల రాష్ట్రంలో విద్యారంగం ఏ విధంగా అభివృద్ధి బాటలో ముందుకెళ్తదని ప్రశ్నించారు. ఒకవైపు గత నాలుగు సంవత్సరాల నుండి విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల కాకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కళాశాల యజమాన్యాలు కళాశాలలో బందుకు కూడా పిలుపునివ్వడం జరిగింది అన్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 800 కోట్ల రూపా యలు విడుదల చేయాలి అదేవిధంగా ఖాళీగా ఉన్న టీచర్ లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలి అద్దె భవనాలు కొనసాగుతున్న సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి, అదేవిధంగా కార్పొరేట్ ప్రవేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి అనుమతి లేని పాఠశాలలను మూసివేయాలి అని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించి తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తావని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వినోద్, చంద్, సామ్యూల్, గణేష్,సందీప్,శరత్,శశి,భారత్,తదితరులు పాల్గొన్నారు

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వాడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని పైడిమడుగు గ్రామం లో నిర్వహిస్తున్న శ్రీ మల్లి కార్జున స్వామి జాతర ఉత్సవాలలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, ఈరోజు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడుపన్నాల అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమళ్ళ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆశి రెడ్డి, రాజేశం, రంజిత్ రెడ్డి, కాశిరెడ్డి, జనార్ధ న్, వి డి సి సభ్యులు ఆయా కుల సంఘాల సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

**సూర్య ఎండపల్లి**



ప్రభుత్వం ఏర్పాటు చేశారు కొను గోలు కేంద్రాల్లోనే ధాన్య విక్రయి ంచి ప్రభుత్వ మద్దతు ధర పొందా లని సహకార సంఘం చైర్మన్ భయ్యా మనోహర్ రెడ్డీ పేర్కొ న్నారు. బుధవారం ఎండ పల్లి మండలం ఉండేడ గ్రామంలో నకార సంఘం ఆధ్వర్యంలో వది ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతుల తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు గ్రామాల్లో దళారులను వరి దాన్ని విక్రయించ కుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్ ను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల తిరుపతి, ఆవుల లచ్చయ్య, గంధం రమేష్, పోతు రవి, చింత శీను, చింత బాలయ్య, ఆదేపు మధునయ్య, మంతెన నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## స్వశక్తి సంఘాల పుస్తకాలు సక్రమంగా నిర్వహించాలి

### - ఐకేపి ఏపిడి చరణ్ దాస్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



స్వశక్తి సంఘాల పుస్తకాలు సక్రమంగా నిర్వహించినప్పుడే సంఘాల ఆర్థిక లావాదేవీల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా ఉంటుందని జిల్లా ఐకేపీ ఎపిడి చరణ్ దాస్ అన్నారు. బుధవారం జగిత్యాల ఐకేపీ కార్యాలయంలో స్వశక్తి సంఘాల అడిట్ సిఆర్పిల శిక్షణ తరగతుల కార్యక్రమానికి హాజరయ్యారు. రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆదేశాల మేరకు జిల్లా డిఆర్డిఓ ఆదేశాలతో జిల్లా లోని అన్ని మండలాల నుండి సంఘాల సంఖ్యను బట్టి సంఘాల్లోని మహిళాసభ్యుల నుండి నలుగురు నుండి ఐదుగురు సిఆర్పిలను ఎంపిక చేసి వారికి ఐదు రోజులు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఇందులో రెండు రోజులు ఏదేని గ్రామంలో స్వశక్తి సంఘాల పుస్తకాల పరిశీలన, ఆర్థిక లావాదేవీల పై అడిట్ చేసి నివేదికలు తయారు చెయడం జరుగుతుందని అన్నారు. జిల్లా ఫైనాన్స్ డిపియం విజయ భారతి, ఐబి. డిపియం మాణిక్ రెడ్డి, మార్కెటింగ్ డిపియం. మల్లేశం, ఎపియం వి. గంగాధర్, జిల్లా డియంజిలు శిక్షకులు దేవయ్య, దాస్, సంతోష్, ఏకౌ%శీ%టెంట్ పద్మ, తొమ్మిది మండలాల అడిట్ సిఆర్పిలు తదితరులు హాజరయ్యారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన చెన్నమనేని

**సూర్య - కథలాపూర్**



మండలంలోని పలు గ్రామాల బాధిత కుటుంబాలను బుదవారం బిజెపి వేములవాడ నియోజక వర్గ బాధ్యులు చెన్నమనేని వికాస్ రావు పరామర్శించారు. తాండ్రియాలలో శ్రీకాంత్, గంబీర్ పూర్ లోగట్ల అంజయ్య కుటుంబం, పోతారం లో అల్లె లావణ్య, నాగెల్లి రాజ మల్లయ్య, మండల కేంద్రంలో ఇటీవలి ప్రమాదంలో మృతి చెందిన అజయ్, ఆకుల శృతి కుటుంబం,దూంపేట లో గాయపడ్డ దండిక లింగం ను పరామర్శించారు. సిరికొండ గ్రామంలో అగ్ని ప్రమాదంలో ఇల్లు ధ్వంసం కాగా భాదితులు సుద్దాల మల్లమ్మ ,బుచ్చిరాజు లకు మనో ధైర్యాన్ని కల్పించి ఆర్థిక సహాయం అందించారు. ఇప్పపల్లీ లో మృతి చెందిన బద్దం నాగిరెడ్డి, గురువేందుల దేవక్క కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆమే కూతురు చదువుకు తమ వంతు సహాయం అందిస్తానని మాట ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయనతో మండల బిజెపి అధ్యక్షుడు మల్యాల మారుతి, మాజీ అధ్యక్షుడు కంటే సత్య నారాయణ, రాచమడుగు వేంకటేశ్వర రావు, క్యాతం దశరథ రెడ్డి, నారెడ్ల రవి, కాషోజీ ప్రతాప్,బండ అంజయ్య, ధర్మపురి జలంధర్, గడ్డం జీవన్ రెడ్డి,కల్లెడ రాజ ప్రసాద్, కథలాపూర్ మహేష్, వీరేందర్, ప్రశాంత్, స్వామి, సత్యం, రాజేష్,ప్రమోద్, సురేష్, పాలేపు నరేష్, గాంధారి శ్రీనివాస్, కమలాకర్ తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య ఎండపల్లి**



మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధ వారం రోజున ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుని మద్దతు ధర పొందాలని తెలిపారు, రైతుకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని,రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని అధికారులకు నిర్వాహకులకు సూచించారు,రైతులు ఏ చిన్న సమస్య తలెత్తినా తమ దృష్టికి తీసుకు వస్తె స్పందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, నాయబ్ తహశీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, పిసిసి కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేందర్ రెడ్డి,కాంగ్రెస్ , గోపాల్ రెడ్డి, గాజుల విజయ్, గెల్లు శ్రీనివాస్, ఇందుర్తి గంగాధర్, మంతెన నరసయ్య, పార్టీ నాయకులు రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలోపోషణ జాతర

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని బుధవారం రోజున సంఘ భవనంలో పోషణ అభయన్ లో భాగంగా పోషణ పక్షం కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సిడిపిఓ మణెమ్మ మాట్లాడుతూ మొదట 100రోజులు సంరక్షణ తల్లి బిడ్డలకు జీవిత కాలపు రక్షణ బిడ్డ పుట్టగానే ముర్రుపాలు పట్టాలి. పౌష్టిక ఆహారం వైవిద్యం. పరిశుభ్రత,, తల్లిపాలు బిడ్డకు సురక్షత అని ఆమె అన్నారు, అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ శోభారాణి మాట్లాడుతూ కిషోర్ బాలికలకు ఐరన్ ఒక్క ప్రాముఖ్యత, మిల్లెట్స్, గిరిజన సంప్రదాయ ప్రాంతీయ స్థానిక ఆహార పద్ధతులు, చిరుధాన్యాలు కొర్రలు, సామలు, హారికలు, ఊదలు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు రోజువారి తినే ఆహారంలో తీసుకోవాలి అని ఆమె అన్నారు, ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ హేమలత, ఏఎన్ఎమ్ లు, అంగన్వాడి ఉపాధ్యాయురాలు, బాలింతలు, గర్భిణీలు, కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## దండకారణ్యం లో ఆదివాసీలపై దాడులు ఆపాలి

**సూర్య మేడిపల్లి**



బిమండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివాసీ పోరాట సంఘీభావం వేదిక ఆధ్వర్యంలో బుధవా రం రోజు ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో నిర్వహించే బహిరంగ సభ కర పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసీ పోరాట సంఘీభావం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ ముదిమడుగుల మల్లన్న మాట్లాడుతూ అడవులలోని కోట్లాది అటవీ ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్ట బెట్టేందుకు 1090నుండి నేటి 2025వరకు ఆపరేషన్ జనజాగరన్ అభి యాన్,సాల్వాజుడం,గ్రీన్ హంట్,ఆపరేషన్ సమాదన్,ఆపరేషన్ అనకొండ, నేడు ఆపరేషన్ కాగార్ పేరుతో ఆదివాసీలను అడవుల నుంచి వెళ్లగొట్టే ప్రయత్నం లో భాగంగా నేటి బీ జె పీ ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావం వేదిక కో కన్వీనర్ లు గుమ్మడి కొమురయ్య,రావిళ్ళ బాపు,రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఎరుకల రాజన్న,టీ జె ఏ సి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ మెంబర్ పొన్నం రాజమల్లయ్య,ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రెసిడెంట్ ఎదులాపురాం దుబ్బ రాజం,భారత్ బచావో జిల్లా నాయకులు పిట్టల నారాయణ,మహమ్మద్ ఖయ్యూమ్ లు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్

**సూర్య,రాయికల్**



రాయికల్ మున్సిపల్ పరిధిలోని తొమ్మిదవ వార్డులో అంగన్వాడీ కేంద్రంలో మూడు, ఆరు, ఏడు సెం టర్లలో పోషణ పక్వాడ్ ప్రోగ్రాం సూపర్వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. పిల్లల లోపల పోషణ స్థితి ఎత్తు బరువులు గూర్చి తల్లులకు అవగాహన కల్పించారు. ప్రతినెల అంగన్వాడీ కేంద్రంలో పిల్లల యొక్క బరువు ఎత్తు జబ్బ చుట్టూ కొలతలు చూడాలని తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే డాక్టర్ ఆర్ నరేంద్ర,డాక్టర్ కస్తూరి రేవతి,ఏఎన్ఎమ్స్ జ్యోతి,గౌతమి,అంగన్వాడీ టీచర్స్ బైరవనిత,ఎలిగేటి రజిత,కల్లెడ లావణ్య, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# దండకారణ్యంలో ఆదివాసీలపై దాడులను ఆపాలి

## - ఆపరేషన్ కగార్‌ను నిలిపి వేయాలి - ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రస్తుత జగిత్యాల జిల్లా కోరుట్ల మండల కేంద్రం సి.ప్రభాకర్ స్మారక భవన్ (గ్రంధాలయం) వద్ద ఆదివాసీలపై దాడులకు వ్యతిరేకంగా ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో తేదీ. 20ఏప్రిల్, 2025 నా బద్దం ఎల్లారెడ్డి భవన్, గణేష్ నగర్, కరీంనగర్ లో నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ ముడిమడుగుల మల్లన్న మాట్లాడుతూ అడవులలోని కొట్లాది అటవీ, ఖనిజా సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి 1990 నుండి 2025 వరకు ఆపరేషన్ జన జాగరన్ అభియాన్, సల్వాజూడం, గ్రీన్ హంట్,ఆపరేషన్ సమాధాన్,ఆపరేషన్ అనకొండ, చివరకు ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులను అడవులనుండి వెళ్లగొట్టే ప్రయత్నాలు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని, అందులో బాగాంగానే ఆరు నెలల పసి గుడ్డు మంగ్లీ సోడి మొదలు రేణుక ఏ మిడ్కో వరకు దాడులు, హత్యలు, అత్యాచారాలు



కొనసాగిస్తున్నదని ఆరోపించారు. దీనికోసం ఆదివాసీలకు అన్ని వర్గాల ప్రజలు, దళితులు, మేధావులు, హక్కుల కార్యకర్తలు అండగా ఉండాలని కోరారు. భూమి, భుక్తి, విముక్తి, ఆత్మగౌరవం కోసం జరిగిన ఇంద్రవెల్లి పోరాటంలో ఆదివాసులపై జరిగిన హత్యకాండను నిరసిస్తూ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహిస్తుంది. ఈ సభకు వక్తలుగా వీక్షణం ఎడిటర్ ఎన్. వేణుగోపాల్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, సిఎల్‌సి, రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, సిపిఐ యంఎల్ఏ కూనంనేని సంబశివరావు, సి ఎల్ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్. నారాయణ రావు, సిపిఐ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు, మాజీ యం ఎల్ ఏ గుమ్మడి నర్సయ్య, ఐ ఎప్ టి యు రాష్ట్ర అధ్యక్షులు కట్ట విశ్వనాథ్, సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామి పాల్గొంటారు. కావున ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, రైతులు, రైతు కూలీలు, కార్మిక, కర్షక, మహిళా, యువజన, విద్యార్థి నాయకులు పాల్గొని విజయ వంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక కో కన్వీనర్‌లు గుమ్మడి కొమురయ్య, రామిళ్ల బాపు, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరుకల రాజన్న, TJAC రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు పొన్నం రాజమల్లయ్య, సిపిఐఎంల్ న్యూ డెమోక్రసీ IFTU జగిత్యాల జిల్లా నాయకులు భూమేశ్వర్, సిపిఐ జిల్లా నాయకులు,కార్యాలయ భాద్యులు చెన్న విశ్వనాథ్, అంబేద్కర్, ప్రజా సంఘాల నాయకులు రాస భూమయ్య, సిపిఎం జగిత్యాల జిల్లా నాయకులు కుంచం శంకర్, రాజాం, శ్రీలత, లక్ష్మి, రమేష్ భారత్ బచావో జగిత్యాల జిల్లా నాయకులు పిట్టల నారాయణ, ఖయ్యుమ్, తదితరులు పాల్గొన్నారు.

# బిసి సంక్షేమ సంఘము గ్రామ శాఖ అధ్యక్షులుగా మెంగాని రవి

**సూర్య చందుర్తి**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆర్ కృష్ణయ్య గారి నేతృత్వంలో జిల్లా అధ్యక్షుని మేకల పరుశురాం సూచన మేరకు మండల అధ్యక్షులు అమరబండ ప్రసాద్,ఆధ్వర్యంలో చందుర్తి గ్రామ కమిటీ ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా లింగాల మల్లయ్య, అధ్యక్షులుగా మెంగాని రవి, ప్రధాన కార్యదర్శిగా లోలపు శేఖర్, ఉపాధ్యక్షులుగా సిర్రం మల్లేశం కోశాధికారిగా రాజూరి రవీందర్, కార్యదర్శిగా చిలుక శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గా సుంకి శ్రీనివాస్, సోషల్ మీడియా కోఆర్డినేటర్గా కత్తి



తిరుపతి, ముఖ్య సలహాదారుగా మార్త గంగాధర్, ఓరగంటి దేవయ్య, కార్యవర్గ సభ్యులుగా మట్కాము దేవయ్య, సుద్దాల నరసయ్య, లింగంపల్లి వెంకటి, పులి నారాయణ, కట్ట రాములు, వీరిని ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు మ్యకల పరుశురాం, మాట్లాడుతూ.. నోటికి 55 శాతం బీసీలకు ఇప్పటివరకు మంత్రిత్వ శాఖ లేదు, బీసీలకు ఎమ్మెల్యే స్థానాలకు ప్రత్యేక రిజర్వేషన్ స్థానాలు ఇప్పటివరకు లేవు, చట్టసభల్లో బీసీలు ఉన్నప్పుడే విద్య,ఉద్యోగ, రాజకీయ రంగాల్లో తమ వాట తమకు దక్కే అవకాశాలు ఇప్పటికైనా సాధించుకుందాం అన్నారు. బీసీలంతా ఎకతాటిపైకి వచ్చి బీసీల హక్కుల కోసం పోరాటం చేయాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్, మండల ముఖ్య సలహాదారు తిప్పని నరసయ్య, రామన్నపేట గౌరవ అధ్యక్షులు పోతరాజు నాగేశం,తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కమిటీలతో కార్యదర్శిలతో ప్రత్యేక సమావేశం

**సూర్య బోయినపల్లి**

ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల ఎంపిక ఎలాంటి అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా ఉండాలని ఎంపీడీవో జయశీల తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కమిటీలతో కార్యదర్శులతో ప్రత్యేక అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎంపికలో ఎవరి ప్రలోభాలకు లొంగకుండా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని అన్నారు. ఎలాంటి అవినీతికి తావు



లేకుండా చూడాలని, మొదటి ప్రాధాన్యతగా ఒంటరి మహిళలను, అతి అతి నిరుపేద లను గుర్తించాలని ఏ ఒక్క నిరుపేద కూడా మిస్ కావద్దని అన్నారు. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం 400 గజాల కంటే ఎక్కువ నిర్మించకూడదు అని 600 గజాలు దాటితే ప్రభుత్వ పథకం వర్తించదని అన్నారు. కమిటీలు ఎంపిక చేసిన దాని ప్రకారం లబ్ధిదారులను గుర్తిస్తామని కాబట్టి ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని అన్నారు కార్యదర్శులు ఎప్పటికప్పుడు కమిటీ సభ్యులకు సూచనలు సహాలహాలు ఇవ్వాలని ఏదైనా తేడాలు వస్తే కార్యదర్శులు బాధ్యత వహించాలని తెలిపారు. మండలానికి 750 ఇళ్లను ప్రభుత్వ మంజూరు చేసిందని నియోజకవర్గానికి 3,500 ఇల్లు ప్రభుత్వ మంజూరు చేస్తే చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవ తో మండలానికి 750 ఇల్లు మంజూరయ్యాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నారాయణరెడ్డి, మండల పంచాయతీ అధికారి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి

**- ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబర్లకు అవగాహన**
**- మండల ప్రత్యేక అధికారి రాఘవేంద్రరావు**

**సూర్య గంభీరావుపేట**

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి రాఘవేంద్రరావు అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామాలలో అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై లబ్ధిదారులను గుర్తించడానికి ఆయా గ్రామ పంచాయతీల ఇందిరమ్మ కమిటీ మెంబర్లకు పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కొరకు లబ్ధిదారులను ఎంపిక చేయడంలో ఇల్లు లేని నిరుపేదలకు గుడిసెలో ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అద్దె ఇండ్లలో ఉన్న వారిని



ఎంపిక చేయాలని అలాగే ఒంటరి మహిళలకు వితంతువు లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇంట్లో ఒకరికి మాత్రమే ఎంపిక చేయాలని, ఇంటి నిర్మాణం చేసుకునే స్తోమత కలిగే వారిని మాత్రమే ఎంపిక చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాజేశ్వర్, ఇరిగేషన్ డిఈ నర్సింగ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్ పంచాయతీ కార్యదర్శిలు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

## మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**- సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిఐటియు అనుబంధ రంగాలు, యూనియన్ల ముఖ్య నాయకుల వర్క్ షాప్‌ను జిల్లా కేంద్రంలోని శివనగర్ శివాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని,బడా పెట్టుబడి దారులకు,కార్పొరేట్లకు కొమ్ముకాసే విధంగా కార్మికులను కట్టు బానిసలుగా చేస్తుందని, కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మిక చట్టాలు,హక్కులను కాలరాస్తున్నదని మండి పడ్డారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌ల రద్దుకై దేశంలోని అన్ని జాతీయ,ప్రాంతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేపట్టడం జరుగుతుందని,కార్మిక చట్టాలను,హక్కులను రక్షించుకోవడం జరుగుతున్న సమ్మెలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని రంగాల యూనియన్‌ల కార్మికులందరూ పాల్గొని ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కోటంరాజు,జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి, కార్యదర్శి కోడం రమణ,ఉపాధ్యక్షులు మూషం రమేష్, గుర్రం అశోక్, అన్నల్దాస్ గణేష్,గురజాల శ్రీధర్,సూరం పద్మ,మిట్టపల్లి రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలకు భూమి పూజ

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో NREGS, icds, పంచాయతీ రాజ్ నిధులనుండి 2024-25 సం.కు ఒక్కో అంగన్ వాడి కేంద్రానికి 12 లక్షల రూ"లతో మంజూరైన రెండు నూతన అంగన్వాడీ భవనాలకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ జె టోనీ,మార్కెట్ కమిటీ సభ్యుడు ఇట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,పాక్స్ చైర్మెన్ కోడూరి భాస్కర్ గౌడ్,మాజీ ప్యాక్స్ చైర్మన్ విజయేందర్ రెడ్డి,నాయకులు కృష్ణారెడ్డి, మునిగేల రాజు,ఆసరి బాలరాజు, లింగారెడ్డి,తిరుపతి గౌడ్ మనోజ్,నరసింహులు,అనిల్ రెడ్డి,అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దాన్యం దళారులకు విక్రయించి మోసపోవద్దనే ఐకేపి కొనుగోల్లు

**- ఏఎంసి వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, ప్యాక్స్ మాజీ చైర్మన్ మహేందర్ రెడ్డిలు**

**సూర్య ఇల్లంతకుంట**



అరుగాలం కష్టించి పండించిన పంటను దళారులను నమ్మి విక్రయించుకోవద్దనే ఉద్దేశ్యంతో రైతు లకు అందుబాటులో విక్రయాలు చేసుకోవాలనే ఐకేపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రారంభించినట్లు ఏఎంసి వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, ఇల్లంతకుంట ప్యాక్స్ మాజీ చైర్మన్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి బాస్కర్ రెడ్డిలు అన్నారు. మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని వంతడుపుల, నారెడ్డిపల్లె,తాళ్లపల్లి,గాలిపల్లి, జవారిపేట,రహీంఖాన్ పేట, పొత్తూరు, కందికట్కూరు, కిష్టా రావుపల్లే, ముస్కాని పేట, వల్లంపట్ల, ఓబులాపూర్, గూడెపు పల్లే గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేశారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వరి దాన్యంలో తాలు, మట్టి లేకుండా శుద్ధి చేసి వుంటే తూకం లో ఎలాంటి కటింగ్ ఉండబోదాన్నారు. రైతులు గ్రహించాలన్నారు. ఐకేపి కొనుగోల్ల నిర్వహిస్తున్న మహిళలకు రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐకేపి ఎపిఎం వాణిశ్రీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వీరేశం, మచ్చ రాజేశం, ఐరెడ్డి సురేందర్ రెడ్డి, కేతిరెడ్డి వెంకట్రెడ్డి, తిరుపతి గౌడ్, రాంప్రసాద్, సత్య రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు వెలిశాల జ్యోతి, వి ఓ ల అధ్యక్షురాళ్లు బట్టు పద్మ,గ్రామ శాఖ అధ్యక్షులు,నాయకులు, మహిళ సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# వైకుంఠ రథం నిరుపయోగం

**- కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతులు కల్పించాలి**

**- నిరూపకంగా ఉన్న వైకుంఠ రథాన్ని ఉపయోగం లోక తేవాలి**

**- మాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు**

**సూర్య,ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు ఆధ్వర్యం లో బుధవారం రోజున ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.గోపాల్ రావు మాట్లాడుతూ వరి ధాన్యం కొనుకోలు త్వరత్వరగా చేయాలని, ఎండలు తీవ్రమైనందున మధ్యాహ్నం సమయంలో ఐకెపి సెంటర్ల దగ్గర టెంట్లు ఏర్పాటు చేయాలని మంచినీటిని అందుబాటులో ఉంచాలని మరియు రైతులకు గ్లూకోస్ ప్యాకెట్స్,ఓఆర్ఎస్ఎల్ అందుబాటులో



ఉంచాలని, వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ముస్తాబాద్ పట్టణంలో ఉన్న వైకుంఠ రథం రిపేరులో ఉన్నందున ఇతర మండలాల నుంచి వైకుంఠ రథం తెప్పియడం వల్ల ప్రజలపై అధికంగా ఆర్థిక భారం పడుతుందని అన్నారు.వెంటనే సంబంధిత అధికారులు స్పందించి వైకుంఠ రథాన్ని రిపేర్ చేయించి వాడుకలోకి తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కోఆప్షన్ మెంబర్ సర్వర్ పాషా, ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,చెవుల మల్లేశం, సడిమెల ఎల్లం, మాజీ ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు రచమడుగు సంతోష్ రావు, ముస్తాబాద్ మాజీ కోఆప్షన్ మెంబర్ అన్వర్,బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు శీలం స్వామి, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, రజక సంఘం నాయకుడు యాదగిరి,నాయకులు అంకని రంజిత్,గౌండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో వివరాల సేకరణ

**- యుడైస్ వివరాలు సేకరిస్తున్న ఛాత్రోపాధ్యాయులు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి ఏటా ప్రభుత్వం కోట్లాది రూపాయల వ్యయంతో మౌలిక, భౌతిక వసతులను కల్పిస్తున్నప్పటికీ, నిర్దేశించిన స్థాయిలో వాటిలో పిల్లల సంఖ్య పెరగడం లేదు. ఆశించిన ఫలితాలు రావడం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న వివిధ సౌకర్యాలను తెలుసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లోని సమగ్ర వివరాల సేకరణకు పూనుకుంది. అందులో భాగంగా పాఠశాలల్లో పక్కాగా సమాచార సేకరణ చేయాలని నిర్ణయించింది. ఈనెల 21 వరకు అన్ని జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ పథకాల అమలుకు సంబంధించిన సమాచారాన్ని సేకరించేందుకు డైట్ కాలేజీల్లోని చాత్రోపాధ్యాయుల సహకారం తీసుకుంటుంది.మండలంలో 54 ప్రభుత్వ పాఠశాలలు.కాల్వశ్రీరాంపూర్ మండలంలో 54 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా, ఈనెల 21 వరకు 24 పాఠశాల వివరాలను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కరీంనగర్ డైట్ కు చెందిన ముగ్గురు చాత్రోపాధ్యాయులు అలేఖ్య, ప్రత్యూష, రమ్యలు విద్యాసంబంధమైన సమగ్ర



సమాచారాన్ని సేకరిస్తున్నారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలో ఎంపిక చేసిన పాఠశాలల్లోనే వీరు సమాచారం సేకరిస్తారు. పాఠశాలలోని వాస్తవ పరిస్థితులు వాటిని పాఠశాల యాజమాన్యం యుడైస్‌లో నమోదు చేసిందా లేదా అనే విషయాలను పరిశీలిస్తారు. పిల్లల సంఖ్య వాస్తవ సంఖ్యను సరిపోలుస్తారు. ఈ విషయంలో ఏవైనా తప్పులు ఉంటే సరిచేస్తారు. సంబంధిత క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లు ఈ విషయంలో వారికి సహకారం అందిస్తారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిఆర్పిలు కలిసి అక్కడ ఉన్న సమస్యలను తప్పులను అక్కడికక్కడే సరి నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. జిల్లా విద్యాశాఖ అధికారి జిల్లాలో, మండల విద్యాధికారి మండలంలో ఈ సమాచార సేకరణను పర్యవేక్షిస్తారు. పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల ఖాళీల వివరాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుకు సంబంధించిన సమాచారాన్ని సేకరిస్తారు. అలాగే స్కూలు యూనిఫామ్, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ వివరాలను ఛాత్రోపాధ్యాయులు నమోదు చేస్తారు. ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీకి సంబంధించిన సమాచారాన్ని కూడా సేకరిస్తారు. ఈ విధంగా సేకరించిన సమాచారాన్ని ఇతరులు ఎవరికి తెలియకుండా జాగ్రత్త పడతారు. ౹కాల్వ శ్రీరాంపూర్‌కు ముగ్గురు ఉపాధ్యాయు లు, కాల్వశ్రీరాంపూర్ మండలానికి ముగ్గురు ఛాత్రోపాధ్యాయులను కేటాయించగా, ఒక్కొక్కరికి 8 నుంచి 10 పాఠశాలల్ని కేటాయించారు. వీరు పాఠశాల రిపోర్టు కార్డు ఆధారంగా వివరాల సేకరిస్తారు. ఈ సందర్భంగా కాల్వశ్రీరాంపూర్ మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ మాట్లాడుతూ మండలంలో పిల్లల సంఖ్య అధికంగా ఉన్న పాఠశాలల్లో పక్కా సమాచారాన్ని సేకరిస్తామని, అవసరమైన పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించి, విద్యార్థుల సంఖ్య పెరగడానికి కృషి చేస్తామన్నారు. విద్యా సంబంధమైన సమగ్ర వివరాల సేకరణకు అందరూ సహకరించాలని ఆయన కోరారు.

## హమాలీ కార్మికుల కూలి రేట్లు పెంచాలి

**సూర్య, వీణవంక**



హమాలీ కార్మికుల కూలి రేట్లు పెంచాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు పిల్లి రవి యాదవ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా హమాలి యూనియన్ సిఐటియు అనుబంధం వీణవంక మండల జనరల్ బాడీ సమావేశం స్థానిక మండల కేంద్రంలోని బీరన్న గుడి ఆవరణలో మర్రి రవీందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు పిల్లి రవి యాదవ్ హాజరై మాట్లాడుతూ వీణవంక మండలం కేంద్రంతో పాటు మండల పరిధిలో పని చేస్తున్న గ్రామాల హమాలి కార్మికులకు కూలీ రేట్ల గడువు ముగిసిందని, ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా కూలీ రేట్ల ఒప్పందం మండలంలోని రైతులు, వ్యాపార యజమాన్యాలతో చర్చించి నిర్ణయించడం జరుగుతుందని, ఏప్రిల్ 11వ తేదీతో పాత ఒప్పందం గడువు ముగిసినందున తిరిగి నూతన ఒప్పందం చేయాలని ఆయన కోరారు. అనేక సంవత్సరాల నుండి కార్మికులు పనిచేస్తున్నప్పటికి కార్మికులకు పిఎఫ్, బోనస్, ప్రమాద బీమా సౌకర్యం యజమాన్యాలు కల్పించాలని, పని ప్రదేశాలలో ప్రమాదం జరిగితే యజమాన్యాల బాధ్యత వహించాలని, హమాలీ కార్మికుల శ్రమతో ప్రభుత్వాలకు లక్షల, కోట్ల రూపాయల ఆదాయం వస్తున్న, హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయడంలో హమాలి కార్మికుల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని, హమాలీ కార్మికులందరికి ప్రభుత్వంచే గుర్తింపు కార్డు ఇచ్చి, హమాలి కార్మికుల వెల్ఫర్ బోర్డు ఏర్పాటు చేయాలని, పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మంతిని రవి, రెడ్డి రాజుల కొమురయ్య, మేడుదుల శంకర్, పోతనవేన రవీందర్, నర్సయ్య, ఖమురుద్దీన్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

## ఆర్జీ-3 టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడుకి మాతృ వియోగం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీకి చెందిన టీబీజీకేఎస్ యూనియన్ అర్జీ-3 ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య మాతృమూర్తి గట్టమ్మ బుధవారం సాయంత్రం పరమపదించారు.హన్మకొండ జిల్లా వేలేరు మండలంలోని ఎర్రబెల్లి లో ఆమె మరణించారు.ఆమె మృతి పట్ల సెంటినరీ కాలనీ చెందిన టీబీజీకే యూనియన్, ఇతర యూనియన్ నాయకులు, ప్రజా ప్రతినిధులు సంతాపం వెలబుచ్చారు.

## రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంకు భూమి సహకారం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన ఆర్.ఎస్.కె అప్పన్న హస్తం స్వచ్ఛంద సేవకులు రేండ్ల శారద-కుమార స్వామి ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి బుధవారం తాత్కాలికంగా స్థలాన్ని ఇచ్చారు. ఐకెపి కేంద్రానికి స్థలం లేదని నిర్వాహకులు ఆయనను సంప్రదించగా, తన సొంతానికి ఉన్న 10 ఎకరాల భూమిని తాత్కాలికంగా వడ్ల కొనుగోలు కేంద్రంకు ఇచ్చారు.

## కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో స్థానిక నాయకులు, రైతులతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ బుధవారం రోజున ప్రారంభించారు. మండలంలోని మరిగడ్డ గ్రామంలో స్థానిక నాయకులు రైతులతో కలిసి రుద్రంగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇందూరి మధు ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే మండలంలోని రామన్నపేట గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, రైతులతో కలిసి కాంగ్రెస్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు భీమరాజు కనకరాజు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు అది శ్రీనివాస్ ఆదేశానుసారం ఈ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూసుకోవాలని వరుస క్రమంలో రైతులకు ఇబ్బంది కలుగకుండా ధాన్యమును కొనుగోలు చేయాలని రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, ఐకెపి నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య మంథని**



మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామంలో బుధవారం పల్లెవెలుగు గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏడిఏ అంజని, డిప్యూటీ తాసిల్దార్ సిరిపురం గిరి, ఏపిఎం పద్మ, ఏఈఓ మురళి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ మంథని డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం,మాజీ ఎంపిటిసి పెండ్లి చైతన్య ప్రభాకర్ రెడ్డి,మహిళా సంఘం వీఓ గుడిమల్ల వసంత,సంఘం సభ్యులు, గ్రామ రైతులు,హమాలీ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు

**సూర్య ,సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం ఆదివారం పేట గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారిని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు బుధవారం దర్శించుకున్నారు. మంథని నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని మంథని నియోజకవర్గ ప్రజలు ఎల్లపుడు సుఖసంతోషాలతో ఆనందాలతో సుభిక్షంగా ఉండలాని శ్రీనుబాబు అన్నారు. ఆదివారం పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలువాక సునీల్ కూతురు కర్ణ వేదం కార్యక్రమానికి హాజరై చిన్నారిని,ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు బంకు మల్లేష్ గౌడ్ జన్మదిన వేడుకల్లో యువ నాయకులు దుద్దిల్ల శీను బాబు, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. రామగిరి మండలంలోని లద్నాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రామిండ్ల సంపత్ కు ఇటీవల కాలు ఫ్రాక్చర్ అయిన విషయం తెలుసుకొని, దుద్దిల్ల శీను బాబు వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.

## ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని బేగంపేట్, రత్నపూర్, నవాబ్ పేట్, లద్నాపూర్ రాజాపూర్, కల్వచర్ల, లొంకా కేసారం గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో వారిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏపీఎం గొట్టే.స్వరూప రాణి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో డీపీఎం నాగేశ్వరావు,ఏఓ చిందం శ్రీకాంత్, సీసీ లు బత్తుల.శంకర్, వైనల బాపు, శోభ, వివో, ఓబి లు రైతులు మార్కెట్ కమిటీ సభ్యులు.పాల్గొన్నారు.